ప్రకటన
బ్రష్టం, మిరియాలు, పసుపు, కరూరం, టాలింగ్, నిప్పుకూలె, చాల్‌మూగ్రా నూనె, యిలిచ నాటుమందు నిమనులు మీకు కావలసినవని సమస్తమూ మా వద్ద చాల చౌకధరలకు దొరకును. ఉత్తరములు ఇంగ్లీషులో వ్రాయగోరెదము.
పి. యస్. వి. పిల్లై అండ్ కో,
పోస్టు బాక్సు 20, మట్టంచేరి, కొచ్చిన్.
టెలిగ్రాం: "PILCO"

ఆంధ్రపత్రిక.

316758

ఉత్తమమైన రకము! చౌకధర!
నిప్పుపెట్టెలు
మంచికమిషనుతో "స్టాండర్డు" మరియు "కా" బ్రాండు నిప్పుపెట్టెలు చౌక ధరలలో దొరకును. కొలది ఏజెన్సీలు మాత్రమే ఖాళీగా వున్నవి. వివరములకు
STANDARD MATCH INDUSTRIES LTD., MYSORE.

The Andhra Patrika, Madras. } Regd No. 1118. Vol 33 No. 296 WEDNESDAY 19th MARCH 1947 వెల ఒకఅణా { Founder: K. Nageswara Rao

పంజాబు పరిస్థితులు దాదాపు అదుపులో ఉన్నట్లు నెహ్రూ ప్రకటన



పంజాబ్ ప్రభుత్వ అంక్ష

హిందూమహాసభాధ్యక్షుని విమర్శ

న్యూఢిల్లీ, మార్చి 17: "నేనున్నా, అసతోష్‌లాహ్రీగారూ పంజాబ్‌లో అదుపుపెట్టరాదని ఆ రాష్ట్రప్రభుత్వం చేసిన ఉత్తరువులు అన్యాయముగను అక్రమముగను ఉన్న"వని హిందూమహాసభాధ్యక్షులు యల్. బి. భోపట్కార్‌గారు ప్రకటించుచున్నారు.

కల్లోలిత ప్రాంతములలో పర్యటనము జరిపి అచట బాధలు పడిన హిందువులకు తమ సానుభూతి తెలుపుటకే తాము పంజాబు పోవలచితిమని తెలిపిరి. లీగ్, కాంగ్రెసునాయకులు వారిట్టి ప్రకారము ఆ రాష్ట్రమున పర్యటించుటకు స్వాతంత్ర్యమొసగి హిందూమహాసభ నాయకులపైనూత్రమిట్టి ఆంక్షల విధించుట సబబుగలేదని భోపట్కార్‌గారు విమర్శించిరి.

హిందూమహాసభ కార్యదర్శి అరెస్టు

అఖిలభారత హిందూమహాసభ కార్యదర్శి వి. జె. దేశపాండేగారిని పంజాబు పోలీసులు సోమవారం అరెస్టుచేసినారు. పంజాబ్‌నదలి వెళ్లి పోవలసిందిగ వీరికి ప్రభుత్వం ఉత్తరువులు జారీచేసింది. వీరు ఆ ఉత్తరువులను ఉల్లంఘించి లాహోరులోనే ఉండిపోయినారు.

"భూకంపంవచ్చి శిథిలమైన పట్నంలాగాఉంది అమృతసర్"

రాజకీయ లక్ష్యాల సాధనకిది మార్గంకానేరదని హెచ్చరిక

న్యూఢిల్లీ, మార్చి 17: "ప్రస్తుత కల్లోలపరిస్థితి కొద్దిరోజులలోనే చక్కబడగలదు. అల్లరులు పూర్తిగ అణగిపోగలవు. ఇప్పటివరకు తీసుకొన్నట్టి చర్యలకంటె కఠినమైన చర్యలు తీసుకోవడమగును." అని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూగారు తమ పంజాబ్ పర్యటన విషయముల వివరించుచు నేటి సాయంత్రము పత్రికా విలేఖరులకు చెప్పినారు.

పండిట్ నెహ్రూ ఈ అపరాహ్నం లాహోరులో బయలుదేరి సాయంత్రము నరు ఢిల్లీ వచ్చిరి. వారికెంట రాజకుమారీ అమృతకౌర్, దివాన్ చమన్‌లాల్ గార్లు కూడ లాహోరునుంచివచ్చినారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్‌గారు పండిట్ నెహ్రూను విమానాశ్రయంవద్ద కలుసుకొనినారు.

ఈ సంక్షోభమువల్ల అమృతసర్, ఇతర నగరములన్నింటికంటె హెచ్చుగ నష్టపడినదని చెప్పి, 1934 వ సంవత్సరమున బీహార్ భూకంపమువల్ల శిథిలమైన మాంఘీర్ జ్ఞాపకమునకువచ్చినది, అమృతసర్ చూచినప్పుడని తెలిపిరి. ప్రజలు పశువుల కంటె హీనముగ ప్రవర్తించిరని చెప్పిరి.

తన మూడురోజుల పర్యటనను ముగించుకొని లాహోరునువచ్చి ఢిల్లీకి బయలుదేరుటకుపూర్వము పండిట్ నెహ్రూ లాహోరు పత్రికా విలేఖరులతో ముచ్చటించుచు ఈ విధముగ చెప్పిరి.

"పంజాబు పరిస్థితి దాదాపు అదుపులోకి వచ్చినది. కొద్ది రోజులలో ఈ సంక్షోభం పూర్తిగ సమసిపోగలదనే నేను అనుకుంటున్నాను.

(8 వ పేజీ చూడుడు)

"ఆటంబాంబుకంటే ఘోర మారణాస్త్రముల రష్యాతయారుచేస్తున్నది"

పరమాణుశక్తిరహస్యాలనుపోవియట్‌ప్రభుత్వం తెలుసుకున్నదని డచ్‌పత్రిక ప్రకటన

ఆమ్‌స్టర్‌డామ్, మార్చి 12: పరమాణుశక్తిపరిమితి రహస్యాలను, సోవియట్ యూనియన్ ఛేదించివేసింది. స్వంతంగా ఆటంబాంబులను తయారుచేసింది. ఆటంబాంబుకన్నా ఘోరమారణాస్త్రములయిన 'కాస్మిక్ కిరణాలపై' కంట్రోలుసాధించే విషయమై రష్యా ఇప్పుడు తీవ్రపరిశోధన సాగిస్తోంది. ఈ విషయాలన్నీ, 'డివాన్స్ రాంట్' అనే డచ్చి జాతీయ కాతలిక్ పార్టీ పత్రికలో ప్రచురించబడిన వ్యాసంలోనూ, డచ్చి కన్సర్వేటివ్ పత్రికలో వ్రాసిన సంపాదకీయాల్లోనూ ఉన్నాయి" అని చికాగో ట్రిబ్యూన్‌విలేఖరి వ్రాస్తున్నాడు. అదిగాక, యూరోపులోని అభిజ్ఞవర్గాల్లో యీ విషయాలనుగురించి స్వంతంగా చేసిన దర్యాప్తువల్లగూడా, యిదంతా నిజమనే తేలింది.

బికినీలో అమెరికావారు ప్రయోగించిన ఆటంబాంబుకన్నా నాలుగంతలు ఎక్కువ బరువుగల ఆటంబాంబులను రష్యన్‌శాస్త్రజ్ఞులు తయారుచేశారు. ఆటంబాంబు నిర్మాణంలో అమెరికనులు చేసిన తప్పులను తమ గూఢచారులద్వారా తెలుసుకొని పోట్రాట్టినమ్ అణువును ఛేదించే విషయమై రష్యనులు పరిశోధన సాగిస్తున్నారు.

వీరి పరమాణుశక్తి పరిశోధనాలయం, బైకాల్ సరస్సుకు సమీపంలో నెల

(8 వ పేజీ చూడుడు)

భారతసైన్యంలో గూర్ఖాలకుస్థానం

ఇండియా ప్రభుత్వం ఆలోచిస్తున్నదని కామన్సుసభలో హెండర్సన్ ప్రకటన

లండన్, మార్చి 17: భారతదేశ భవిష్యత్ సైన్యంలో గూర్ఖాలను నియమించే విషయమై ఇండియా ప్రభుత్వం ప్రస్తుతం ఆలోచిస్తున్నదని కామన్సుసభలో ఒక ప్రశ్నకు సమాధానం ఇస్తూ ఇండియా సహాయమంత్రి హెండర్సన్ తెలియజేశాడు. "బ్రిటిషు సేనలలో నియమించడానికి గూర్ఖాపటాలాలేనైనా లభ్యమవుతాయా అనే విషయం బ్రిటిషు ప్రభుత్వానికీ, ఇండియా ప్రభుత్వానికీ, నేపాల్‌కు మధ్య సమాలోచనలు జరిపితేనేగాని చెప్పడానికి వీలుపడదు. ఈ సమాలోచనలు త్వరలోనే జరగగలవని ఆశిస్తున్నాము," అని కూడా హెండర్సన్, అన్నాడు. పేర్నల్ గాబ్రియేల్ (కన్సర్వేటివ్): గూర్ఖాలు ఇండియా ప్రభుత్వంకింద పని చేయరనే విషయం వీరు గుర్తించారా? ఒక్క భారతదేశంలోనేగాక ఇతర ప్రాంతాలలో పని చేయడానికి గూర్ఖాలకు అవకాశం ఇస్తారా?

హెండర్సన్: పైన చెప్పిన సమాధానానికిమించి ఒక్కముక్కకూడా కొత్తది చెప్పబోవడంలేదు. ఇది ఆయా ప్రభుత్వాల పరస్పర సంప్రతింపులద్వారా నిర్ణయించుకోవలసిన అంశం. స్వతంత్రసభ్యుడు డర్ ఆర్థర్ సాల్టర్ ప్రశ్నకు సమాధానంఇస్తూ హెండర్సన్, ఇలా తెలియజేశాడు: "సైన్యసాహసాలు గలిగిన గూర్ఖా సైనికులకు న్యాయం సమకూరేటట్లు చూడడానికి బ్రిటిషు ప్రభుత్వం శ్రద్ధాసక్తి కృషిచేస్తుంది."

ఇండోచైనా పరిస్థితి

చైనా సరిహద్దువైపుకు ఫ్రెంచిసేనల పురోగమనం

హనోయ్, మార్చి 16: ఇండోచైనాలోని ఫ్రెంచి సైన్యాలు టాంకింగ్ తీరం వెంబడి పురోగమిస్తూ చైనా సరిహద్దు సమీపాన్ని చేరుకొని, హుడ్‌కే అనే నగరాన్ని శనివారంనాడు ఆక్రమించుకొన్నాయి. ఈ నగరం ఇండోచైనా సరిహద్దు లోపలికి ఆనుకొనేఉంది.

స్థానిక ప్రజలు ఫ్రెంచి సైన్యాలకు స్వాగతమిచ్చాయి. చైనా సరిహద్దు అధికారులతో ఫ్రెంచిసైన్యాలు మంచి సంబంధాలే ఏర్పరచుకొన్నాయని అనధికార వార్తల్లో తెలుస్తోంది.

టాంకింగ్‌లోని ఎర్రనది డెల్టాభాగంలో, నాయ్‌డిన్హ్‌కు వైరుతిదిశగా ఫ్రెంచి సైన్యాలు పురోగమిస్తూనే ఉన్నాయి.

ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షల నిలుపుదల

మద్రాసు, మార్చి 18: స్కూల్ ఫైనలు పరీక్షల ప్రశ్నల పత్రాలన్నీ ముందుగానే బయటపడిపోయిన కారణంగా పరీక్షలన్నింటినీ వాయిదా వేయుటకు నిశ్చయం జరిగింది. తిరిగి పరీక్షలు ఎపుడు జరిగేదిన్నీ తెలియదు. తరువాత ప్రకటింపబడును.

భారతదేశ శాంతిభద్రతల రక్షణలో బ్రిటిష్ సేనల బాధ్యత

విధిగా వుంటుందని ఇండియాసహాయమంత్రిప్రకటన

పంజాబు కల్లోలాన్ని గురించి కామన్సుసభలో ప్రశ్నల పరంపర

లండన్, మార్చి 17: కామన్సుసభలో నేడు ఒక ప్రశ్నకు సమాధానం ఇస్తూ పంజాబురాష్ట్రంలో త్వరలో బాధ్యతాయుత ప్రభుత్వం ఏర్పడేఅవకాశం వున్నదీ, లేనిదీ తాను ఇదమిత్థమని చెప్పవలుచుకోలేదన్నాడు. కనుచూపుమేరలో బాధ్యతాయుత ప్రభుత్వస్థాపనకు అవకాశం ఏమీ లేనప్పుడు భారతదేశం నుంచి వైదొలగిపోతోనున్నామని చెప్పడం శుద్ధబాధ్యతారహితమైన విషయం కాదా అని కన్సర్వేటివ్ సభ్యుడు రిచర్డ్ బట్లర్ ప్రశ్నించాడు.

సహాయమంత్రి హెండర్సన్ ప్రశ్నకు బదులు చెప్పలేదు. భారతదేశంలో నేడు జరుగుతున్న సంఘటనలకు, బ్రిటిషు ప్రకటించిన నూత్న విధానానికి ఏదైనా సంబంధంవున్నదా అని కన్సర్వేటివ్ సభ్యుడు గాడ్‌ఫ్రేనికల్సన్, అడగగా, ఇట్టి సూచనతో తాను ఏకీభవించజాలనని హెండర్సన్ సమాధానం చెప్పాడు.

బ్రిటిషుసేనలు భారతదేశంలో వున్నంతకాలం దేశశాంతి భద్రతల రక్షణ విషయంలో ఆ సేనలు తమపాత్రను తాము నిర్వహించి తీరవలసిందేనని కూడా హెండర్సన్ స్పష్టపరిచాడు.

అమృతసర్‌లో శాంతిస్థాపనకు బ్రిటిష్ సేనలను ఉపయోగించారా లేదా? బ్రిటిష్ సేనల బదులు భారతీయసేనలను ఎందుకు ఉపయోగించలేదు? 1948 మే 31-వ తేదీ వరకూ మతకలహాలను అణచివేయడానికి బ్రిటిష్ సేనలను ఉపయోగిస్తుసేవుంటారా? అని కన్సర్వేటివ్ సభ్యుడు కేప్టెన్ గమ్మాన్స్ ప్రశ్నలవర్షం కురిపించాడు.

ఇండియా సహాయమంత్రి ఆర్థర్ హెండర్సన్, ఇలా సమాధానం చెప్పాడు:

"మామూలుగా అమృతసర్‌లో వుండే ఒక్క బ్రిటిషు పటాలాన్ని మాత్రమే ఈ విధంగా ఉపయోగించడమైంది. రెండు పటాలాలను మార్చి 7-వ తేదీన అక్కడికి పంపించారు. గాని, తర్వాత వాటిని ఉపసంహరించడం జరిగింది. ఇది ఆ సమీపంలోనే వుంటూ అతిసులువుగా లభ్యమయే బ్రిటిషు పటాలాలని కూడా నాకు తెలియచ్చింది. ఒక భారతీయపటాలాన్ని కూడా అక్కడికి పిలిపించారు; ఈ పటాలం ప్రస్తుతం అక్కడే వున్నది.

ఇలాంటి పరిస్థితులు ఏర్పడితే ఏ పటాలాలను ఉపయోగించవలెనో నిర్ణయించవలసిన బాధ్యత స్థానిక సేనాధిపతిదే.

(8 వ పేజీ చూడుడు)

మియన్‌వాలీ జిల్లాలలో ప్రయాణీకులరైలుదోపిడి

రాష్ట్రంలో ఇతరప్రాంతాల శాంతిఏర్పడినట్లు పంజాబు ప్రభుత్వప్రకటన

లాహోరు, మార్చి 17: మియన్‌వాలీజిల్లాలో మైద్, బాండియాల్ స్టేషనులమధ్య ఏడుగురు బందిపోటుదారులు ప్రయాణీకులరైలు నొకదానిని ఆటకాయించి దోచివేసినట్లు ఈ సాయంత్రము వెలువడిన అధికారప్రకటన తెలుపుచున్నది.

షాహపూర్ జిల్లాలోని ఖుషాబ్, సూన్ లోయలోను పరిస్థితులు ప్రమాదకరముగనే ఉన్నవి. ఖుష్ గ్రామములో ఒక గృహదహనప్రయత్నము జరిగినట్లు తెలియరాగా ఖుషాబ్ పోలీసుస్టేషనునుండి అదనముగ పోలీసుభటులను పంపినారు.

అటక్ జిల్లాపరిస్థితి పూర్వవములాగానే ఉన్నది. పిండిఘెబ్, ఫతే, జంగ్ తాలూకాల్లో సంక్షోభస్థితి అలాగే ఉన్నది. కోపిడి, గృహదహనం, కొట్లాటలు జరుగుతూఉన్నట్లు ఆ తాలూకాలకు చెందిన పలుగ్రామములనుండి వర్తమానములు వచ్చుచున్నవి.

అథ్వార్‌పై దాడి జరుపుటకు వచ్చిన ఒక సమూహమును సైనికదళములు కాల్పులు జరిపి చెదరగొట్టినవి.

రావల్పిండిజిల్లాలోని కహూతాతాలూకాలో అల్లరులుజరుగుచునేఉన్నవి. అచటి పరిస్థితులను చక్కదిద్దుటకు పోలీసుడిప్యూటీ ఇన్‌స్పెక్టరుజనరల్ స్వయముగా పని చేయుచున్నారు.

అంబాలా డివిజనులోని అన్నిజిల్లాలు ప్రశాంతముగనే ఉన్నవి.

జలంధర్, కాంగ్రా, హోషియార్‌పూర్, ఫిరోజ్‌పూర్‌లలో పరిస్థితి నెమ్మళముగనే ఉన్నది. అమృతసర్‌కూడ ప్రశాంతముగనే ఉన్నది. లాహోరులో గత రాత్రి మామూలుగానే గడిచిపోయినది. ఈ ఉదయపు నగరస్థితి చాలా మామూలుగ ఉన్నట్లు కన్పించినది.

సార్‌గోధా, ఖుషాబ్‌లలోనిగాచార నిషేధశాసనము అమలుపరిమితిని మరొక వారముగోజులవరకు అధికారులు పెంచినారు. ఆజిల్లాలో ఇప్పుడు పరిస్థితి శాంతముగనే ఉన్నది. కొట్లాటల సందర్భములో ఖుషాబ్‌లో 20 మందిని అరెస్టు చేసినారు.

ఈ మతకలహములలో ఏడు తపాలా ఫీసులు దగ్ధమైపోయినట్లు ప్రభుత్వపు ప్రకటన తెలుపుచున్నది. రావల్పిండిజిల్లాలో నాలుగు, అటక్ జిల్లాలో రెండు, మూల్టాన్‌నగరంలో ఒకటి అని ఆయాప్రాంతములనుండి ఉత్తరప్రత్యుత్తరములు నిలుపు చేయబడినవనికూడ కేంద్రప్రభుత్వ తపాలాశాఖ ప్రకటనవల్ల తెలియుచున్నది

కలకత్తాలో తిరిగి కల్లోలం

బొగ్రాపట్టణమున గతరాత్రి (సోమవారంరాత్రి, జరిగినఅల్లరుల చరిత్రముగ రెండులక్షల రూపాయి ఆస్తి నష్టమైనదనీ వంగరాష్ట్ర కాంగ్రెసు కమిటీ కార్యాలయమునకు వర్తమానము వచ్చినది. బజారులో కొన్ని దుకాణములను ఒక మోటారు కారును తగులబెట్టెదరని మరొక వార్త తెలుపుచున్నది. పోలీసులు, నిప్పు చల్లర్పు యంత్రములు పరిస్థితులను అదుపులోనికి తీసుకొని వచ్చినారు.

కలకత్తాపరిస్థితి మామూలుగ ఉన్నట్లు మంగళవారం సాయంత్రము బెంగాల్ ప్రభుత్వ ప్రచారక శాఖ డైరెక్టరు ప్రకటించెను. పోలీసు గస్తీ మాత్రము సాగుచునే యున్నది. పోలీసు కాల్పులవల్ల ఎవరికీ ప్రమాదము సంభవించలేదు.

టర్కీ-గ్రీసులకు అమెరికాసహాయం

బ్రిటిష్‌ప్రభుత్వహర్షం: కామన్సులో ప్రశ్నోత్తరాలు

లండన్, మార్చి 17: గ్రీసు టర్కీలకు అమెరికా ఆర్థిక, సైనికసహాయం ఇస్తుందని ప్రెసిడెంట్ ట్రూమన్‌చేసిన ప్రకటన పట్ల బ్రిటిష్‌ప్రభుత్వ అధికారాభిప్రాయం నేడు కామన్సుసభలో జరిగిన చర్చద్వారా ప్రప్రథమంగా వ్యక్తమైంది. బ్రిటిష్ 'స్టేట్' మంత్రి హెక్టర్ మెక్‌నల్ గ్రీసు టర్కీలకు ఇది 'పశ్చాలంలో అందుతున్న గొప్ప సహాయం' అని వర్ణిస్తూ ట్రూమన్ ప్రకటనను కామన్సుసభలో బలపరిచాడు. బ్రిటిష్‌ప్రభుత్వాభిప్రాయాన్ని స్పష్టపరుస్తూ మెక్‌నల్ ఈ ప్రకటన చేసినతర్వాత కామన్సుసభ్యులు అనేకమంది అనేకవిధాలుగా విమర్శిస్తూ ప్రశ్నలవర్షం కురిపించారు.

బ్రిటిషుప్రభుత్వ విదేశవిధానాన్ని తరుచూ విమర్శించే కార్మిక పక్షసభ్యుడు విలియం వార్బీ "ఐక్యరాజ్యసమితి చేయవలసినపనిని తానేచేసి అమెరికా నష్టంకలిగిస్తున్నది," అనేపేరిట కన్సర్వేటివ్ వర్గాలవారు ఆక్షేపణను, కొంతమంది కార్మికవర్గంవారు హర్షధ్వనులనుచేశారు. స్వతంత్ర ప్రజాస్వామ్య రక్షణకై అమెరికా తీసుకుంటున్న ఈమహత్తరచర్యను బ్రిటిషు ప్రజాబాహుళ్యం విపరీతంగా హర్షిస్తున్నట్లు మరొక కార్మికసభ్యుడు ఎర్నెస్టు థర్టిల్ అనేపేరిట హర్షధ్వనులు వెలువరించెనని.

మెక్‌నల్ ప్రకటనలోని అంశాలు: "ప్రెసిడెంట్ ట్రూమన్ ప్రకటన ఫలితంగా గ్రీసు, టర్కీలకు ఏర్పడిన పరిస్థితినిగురించి సమగ్రమైన ప్రకటనచేసే పరిస్థితికి నేనింకారాలేదు. అమెరికన్ కాంగ్రెసు ఇంకా వివిధసమస్యలను పరిష్కరించక పోవడమే ఇందుకు కారణం. గ్రీసుకు ఆర్థికసహాయం చేస్తానని బ్రిటిషు ప్రభుత్వం లోగడమాట ఇచ్చివున్నది. ఈ వాగ్దానానికి గడువు మార్చి 31-వ తేదీతో సమాప్తమవుతుంది.

ఐక్యరాజ్యసమితి పునర్నిర్మాణ సంఘము గ్రీసుకు ఇప్పటికే చాలావరకు సహాయపడివున్నది. ఇది ఇప్పటికల సహాయానికి కూడా కడువు ఈనెలాఖరులోపూర్తి అవుతున్నది ఈ మధ్యకాలంలో గ్రీసు ఆర్థిక వ్యవస్థకు సహాయపడ్డానికి ఐక్యరాజ్య సమితికి నిధి ఏమీలేదు. ఇట్టి పరిస్థితులలో అమెరికా టర్కీ గ్రీసులకు ఇచ్చదలచిన సహాయం సకాలంలో ఇస్తున్న సహాయమే గాక, చాలినంత సహాయంగాకూడా వున్నదని నెమ్మదిపడుతున్నాను."

B
భారత్ బ్యాంకు లిమిటెడ్
చైర్మన్:- సేఠ్ రామకృష్ణ దాల్మియా.

అనుమతి పొందిన మూలధనం	రూ. 8,00,00,000
చందాచేయబడిన మూలధనము	రూ. 4,02,61,640
చెల్లించబడిన మూలధనము	రూ. 2,01,37,175
31-3-46 తేదీ వరకు రిజర్వులు	రూ. 30,00,000

మొత్తము వ్యాపారము రూ. 30 కోట్లకు మించినది.
ప్రజా విశ్వాసమునకు ప్రబల నిదర్శనము
"ROCKBANK"
292 ఆఫీసులు ఇండియా అంతటను కలవు
అన్ని రకములైన బ్యాంకింగు వ్యాపారము నిర్వహించును.
అక్. కె. జెయిన్, డిప్యూటీ మేనేజింగు డైరెక్టర్.
రామసాహై బాల్, మేనేజరు.
హెడ్డాఫీసు:- 6, దర్యాగంజ్, ఢిల్లీ.

గ్రామ్సు: 'ACETONE' ఎం. సి. దలాల్ అండ్ కంపెనీ, ఫోన్: 4511
100, వైనియప్పనాయకన్ వీధి,
పి. టి. మద్రాసు, నెం. 3.
ఈ క్రింది సరుకుల క్రొత్తస్టాకు ఇప్పుడే వచ్చినది.
1. జోన్, బ్రదర్సు బ్రిటిషు తయారు, స్టైనోక్రోములు, నూదులు, అన్ని సైజుల సిరెంజీలు, మెర్క్యురియల్ థైర్మామీటర్, సరుగని ప్లాస్టిక్ బాక్సులో, బ్లడ్ ప్రెషర్ అపరేటస్.
2. పర్సనల్ అండ్ బే యింగు మెషినులు, సాల్టర్సువారి ఇంగ్లీషు తయారీ.
3. అన్ని సైజుల కొలతగ్లాసులు,
మెసర్సు ఇండస్ట్రియల్ అండ్ ఇంజనీరింగు అపరేటస్ కంపెనీవారివి I & E A బ్రాండ్
వీరికి మేము, సోలుఏజెంట్లము, డిస్ట్రిబ్యూటరులము.
అన్నిరకాల ఆసుపత్రి పరికరాలు, సర్జికల్ యిన్‌స్ట్రుమెంట్లు మొదలైన వాటికి మీ ఆర్డరులు, కోటేషనులు పంపవేని చింతపడు.

గంటల పంచాంగం

వ్యయ సం॥ ఫాల్గున బ॥ ద్వాదశి 1947 సం॥ మార్చి 19 బుధవారం బు॥ద్వాదశి రా॥ 9-34 శ్రవ 10-24వర్జ్యం ప 2-40 ల 4-22 వ.

బ॥త్రయోదశి మార్చి 20 గురువారం సు॥త్రయోదశి రా॥ 10-20 ని ప 12-0 వర్జ్యం రా॥ 7-29 ల 9-9 వ.

ఆంధ్రపత్రిక
వ్యయ సం॥ ఫాల్గున బ॥ ద్వాదశి
బుధవారము

సర్ సి. పి. ప్రకటన

1948 సం॥ము జూను తరువాత ట్రావన్కూరు సంస్థానము స్వతంత్రరాజ్యమగునని దివాన్ సర్ సి. పి. రామస్వామి అయ్యరు గారు ఒక ప్రకటన చేసిరి. ఇది మొన్న ఫిబ్రవరి 20 ప్రకటన అదివరకు బ్రిటనుకు ట్రావన్కూరు సంస్థానమునకు జరిగిన ఒడంబడికలు సాధ్యము చేయుచున్నవని వీరి వాదము. ఫిబ్రవరి ప్రకటన ప్రకారము బ్రిటను సార్వభౌమత్వమును మరొకరికి నప్పగింతచేయమని తెలిపినది. రెండవది ట్రావన్కూరును బ్రిటను ఎప్పుడు జయించలేదు. పిరిదర్శి సంబంధములు కొన్ని ఒడంబడికలకు బద్ధమైయున్నవని వాటిని సర్ సి. పి. గారు వివరించిరి.

తమ సంస్థానము స్వతంత్రముగా నుండునను ప్రకటన తప్ప, వారు తెలిపిన వాదములలో నూతనాంశ మేదీ లేదు. వాదములు మాత్రము పూర్వమువలెనే తర్కబద్ధమైన, చట్టబద్ధమైన అంశములతో కూడియున్నది కాని వాస్తవిక దృక్పథమును వ్యక్తపరచుట లేదు. ట్రావన్కూరును బ్రిటను ఎపుడు జయించలేదనునది పత్రికాప్రకటనలకు, ప్రచారమునకు తప్ప మరెవరిని ఒప్పించ చాలదు. వారి సంస్థానప్రజలను కూడ సంతృప్తిపరచగలదనునది కూడ అనుమానమే. బ్రిటనుకు కావలసిన అధికారము అడిగినంత మాత్రమున లభించినపుడు వేరే ఆ సంస్థానమును జయించ నవసరములేదు. ఒప్పందము లనునవి కేవలము మర్యాదపూర్వకమైన ఆజ్ఞాపత్రములు. ట్రావన్కూరు సరిహద్దున ప్రథమమున రెండు బ్రిటిషు పటాలములను స్థాపించి, ఆ తరువాత ఆ సంస్థానమును "శత్రువులనుండి రక్షించుటకు షరతుల" నిర్ణయింపు జరిగినది. ఇదే 1795 సం॥ఒడంబడిక. దానికే సర్ రామస్వామి అయ్యరుగారు, "పరస్పర సహాయ ఒప్పందము"ను పెద్దపేరుపెట్టుచున్నారు. సంస్థానాధిపతికి సలహా నిచ్చు అధికారము 1805 సం॥ ఒడంబడిక ద్వారా బ్రిటనుకు సంక్రమించినప్పటికీ, జయించుట మనునదీ, రాజ్యాధిపత్య మనునదీ ఏర్పడలేదని వాదించుచున్నారు. ఇవన్నీ కేవలము మెరుగులనీ, ఈ ఒప్పందముల నంగీకరింపక గత్యంతరము లేకపోయినదని ప్రపంచమునకు, ప్రజకు తెలియును. అంతరంగికముగా బ్రిటనుకు ట్రావన్కూరు పాలకులకూ తెలియును.

సంస్థానాధీశులందరు తమకు బ్రిటనుతో గల ఒప్పందమును గురించి ఇదేవిధముగ భ్రమపెట్టదలచుచున్నారు. బికనీర్ మహారాజు తనకు బ్రిటనుకుగల ఒడంబడికనుగూర్చి అదేవిధముగ మాట్లాడియుండెను. ఆ ఒడంబడిక 1818 సం॥ లో జరిగియుండెను. "మహారాజు, ఆయన వారసులు, వారిస్థానే అధికారమునకు వచ్చిన వారు తమ దేశమునకు సర్వాధికారములుగల పాలకులుగా నుండెదరు. బ్రిటిషు అధికారము అక్కడ అమలుజరుపబడదు." అని దానిలో నున్నది. ఇది బికనీరు సంస్థాన ఆధిపత్యమును గుర్తించుచున్నది అని మహారాజు ఫిషరుకు చూపించెను. అయితే, వారు "బ్రిటిషుప్రభుత్వముతో అధీన సహకారము నెరపి దాని ఆధిక్యతను గుర్తించి మరే ప్రభువులతోను, రాజ్యములతోను సంబంధము పెట్టుకొనకూడదు." అని ఉన్న యనుబంధము ను చూపి, "మీరు అధీనులు, బ్రిటనుతో సహకరింపనలసియున్నది." అని ఫిషరుగారు వ్యాఖ్యానించిరి. ఆ మహారాజు దానిని ఒప్పుకొనెను. ట్రావన్కూరుతో ఉన్న ఒప్పందమున ఆవిధమైన అనుబంధము లేనప్పటికి ఆచరణ మాత్రము భిన్నముగ నుండజాలదు. వారి స్వతంత్రత చట్టయుతమైన యాథార్థ్యము కావచ్చును. కాని వాస్తవిక యాథార్థ్యము కాజాలదు. బ్రిటను లాంఛనముగా వప్పగింతచేయక పోయినప్పటికీ, వారికున్న అధికారములన్నియూ వాటంతటవి కేంద్రప్రభుత్వమునకు సంక్రమించగలవు.

సార్వభౌమత్వమును గురించి ఫిబ్రవరి ప్రకటన అమాత్యత్రయము చెప్పిన దానికి మించి వేరే చెప్పినదికాదు. అయినప్పటికి ఈ ప్రకటనలోని అంశములు అమలులోకి వచ్చునది 1948 సం॥ జూన్‌నాటికి ఆమాత్యపథక ప్రకారము రాజ్యాంగము కుదురక పోయినపుడుకదా? కాని ఆపరిస్థితి ఏర్పడుటకు వారిపుడే సిద్ధపడుచున్నట్లు స్ఫురించు చున్నది. లేనియెడల బ్రిటిష్ ఇండియా ప్రభుత్వముతో ఒడంబడికకు వచ్చుటకు రాజ్యాంగపరిషత్తు ఉపకరించునా అన్నది నిర్ణయించవలసి యున్నదని అనజాలరు. ఇంతవరకు పరిషత్తుకు, సంస్థానాధీశులకు జరిగిన రాయబారముల ఫలితమును వారు విఫలము చేయుచున్నారు. ఇన్నాళ్లూ వీరు ప్రస్తుతించిన భారత ఐక్యత ట్రావన్కూరు సర్వస్వతంత్రత గుర్తింపుకు లోబడియున్నదేనని తేలుచున్నది. కాంగ్రెసు అయిచ్ఛను చూపిన ప్రాంతములకు పరిషత్తు నిర్మించిన రాజ్యాంగమును వర్తింపజేయనవసరములేదని యంగీకరించిన మాట నిజమే. కాని దానిని ప్రజేచ్ఛకు వదలినది. కారణము రాజ్యాధికారము ప్రజల నుండి సంక్రమించునను సూత్రము అంగీకరించినది. రాష్ట్రాధికారులు కోరినందువల్ల కాదు. అదేవిధముగ సంస్థానాధీశులుకూడ తమప్రజాభిప్రాయము ననుసరించి బ్రిటిషు ఇండియా కేంద్రప్రభుత్వముతో సంబంధము ఏర్పరుచుకొనుటకు సిద్ధపడిన కాంగ్రెసు అంగీకరింపగలదు. సంస్థానములు సర్వస్వతంత్రములని బ్రిటిషు ఇండియాప్రభుత్వముతో ఒడంబడికకు రావలెననిన ఇక భారత దేశము ఏకదేశమనుటకు అర్థమేమో సర్ రామస్వామిగారికే తెలియవలెను.

ఇండొనీసియాలో డచ్‌సేనల విజృంభణ

చెరిబియన్ ఒడంబడికపై సంతకాలు చేయవలసిందని హేగ్‌ప్రభుత్వ ఉత్తరువులు

బటేవియా, మార్చి 17: సౌరబయా నాకాస్తావరానికి దక్షిణంగా 35 మైళ్ల దూరంలో ఉన్న మోజోకార్టా అనే నగరాన్ని డచ్చిసైన్యాలు ఆక్రమించాయి. ఇండోనీషియన్ తీవ్రవాదులు ఛేదించివేసిన డైక్‌లను, నీటిసరఫరా గొట్టాలను, వశంచేసుకోవడానికి డచ్చిసైన్యాలు చేసే ప్రయత్నంలో యీ నగరాన్ని ఆక్రమించడం జరిగింది" అని డచ్చి వార్తాసంస్థ యివ్వాళ ప్రకటించింది.

మొజోకార్టా సమీపంలో డచ్చి సైనిక స్థావరాలపై వ్యాపిస్తున్న వరదలను ఇండోనీషియా రిపబ్లికన్ సైన్యాలు పోరాంగ్ నదిని యింకోమార్గంలో మళిపి అరికట్టలేకపోయిన కారణంగా, డచ్చి సైన్యాలు యీపనికి పూనుకొన్నాయని డచ్ సైనికాధికారులు ఇండోనీషియా ప్రధాని సుల్తాన్ షహీరుకు చెప్పినట్లు తెలుస్తోంది.

డచ్చికమీషన్ జనరల్ ప్రతినిధి ఒకరు మాట్లాడుతూ, ఫిబ్రవరి 26 వ తేదీ మొదలుగా ఇండోనీషియన్, ప్రభుత్వం సంప్రదించే, వేలాది ఇండోనీషియన్, చైనా ప్రజలక్షేమాన్ని కాంక్షించే సత్వరంగా ఈ చర్యకు పూనుకోవాల్సివచ్చిందని అన్నాడు. రాజకీయ ప్రయోజనాల సాధన నిమిత్తమై తమ సైనికశక్తిని ప్రయోగించగూడదని లోగడ, డచ్-ఇండోనీషియను ప్రభుత్వాలు నిర్ణయించుకొన్న విధానాన్ని మార్చుటలోలేదనిగూడా యీయన అన్నాడు. వచ్చేనెలలో పంటకు రానున్న దాదాపు 2 వేల టన్నులవడ్లు పాడవకుండా చేయడానికి, స్థానికప్రజలు తమానికి గురికాకుండా చేయడానికి డచ్‌సైన్యాలు యీచర్య కుపక్రమించాల్సి వచ్చిందని డచ్‌కమీషన్‌జనరల్ ప్రతినిధి తెలియచేశాడు.

ఇండోనీషియాతో డచ్చి ఒడంబడిక

లింగాజాతీ ఒడంబడిక విషయమై, ఇండోనీషియా ప్రధాని డా॥ సుల్తాన్ షరీరుతో జరిపిన సంప్రదింపులు చాలా తృప్తికరంగా ఉండుటచే, ఒడంబడికపై సంతకం చేయవలసింది బటేవియాలోని తన కమీషన్, జనరల్‌కు డచ్చి ప్రభుత్వం ఉత్తర్వులుపంపింది. ఇవ్వాళ మొజోకార్టా నగరాన్ని డచ్చిసైన్యాలు ఆక్రమించడం విని సుల్తాన్, షరీరు జోగ్జకార్టాకువెళ్లాడు. అందుచేత డచ్చి ప్రభుత్వప్రతినిధులిరువురు కమీషనర్లు సుల్తాన్, షరీరుకు తెలియజేయలేదు. జోగ్జా షరీరు జోగ్జకార్టావెళ్లేముందుగా యివ్వాళ, డచ్చి గవర్నర్ జనరల్ వాన్‌మూక్, డచ్చి కమీషనర్లు వరదలతోమునిగిన ప్రాంతాన్ని తామాక్రమించుకోడానికి గల కారణాల వివరిస్తూ ఇచ్చిన సంజాయిషీకి, షరీరు లేఖా పూర్వకంగా సమాధానమిస్తూ జనవరి 24 తేదీన అంగీకరింపబడి సౌరబయా సరిహద్దు గీత వరకు డచ్చి సైన్యాలు ఉపసంహరింపబడాలని కోరాడు.

స్కూల్‌ఫైనల్‌పరీక్షల ప్రశ్నాపత్రాలు

బహిరంగమవడం గురించి అసెంబ్లీలో ప్రశ్నలు

మదరాసు, మార్చి 18: నేడు స్పీకరు శ్రీ శివషణ్ముగంగారి అధ్యక్షతను అసెంబ్లీ సమావేశ మయినవెంటనే, స్కూలుఫైనలు పరీక్షాపత్రాలు ముందుగనే అందరికి తెలిసిపోయిన వెంచుచేతనని మజీదుగారు ప్రశ్నించిరి. విద్యాశాఖమంత్రి భాష్యం గారు ఆ విషయం యిపుడే విన్నామనియు, కారణం కనుక్కంటామనియు చెప్పిరి.

కమ్యూనిస్టుచర్యలను అణచుటపై 20-11-46 తేదీన అడిషనలు ఛీఫ్ సెక్రటరీ గారు యీ దినవ రహశ్యేపు ఉత్తరువు జారీచేసినమాట నిజమేనా యని ఆనందనంబియారుగారి ప్రశ్నను వెంకటేశ్వర్లు గారు అడిగిరి: రహశ్యేపు ఉత్తరువు:

"రాష్ట్రంలో కమ్యూనిస్టుల దురంతాలు సెలలేనుచున్నందున, ప్రజారక్షణకు శాంతికాపాడుటకు వెంటనే ఘట్టి చర్య తీసుకొనవలసియున్నది. కనుక యీ దినవ రీతిచేయాలి.

"ప్రభుత్వంవారి అనుమతి ముందుగ పొంద నవసరంలేకుండానే నేరాలపై కేసులు జిల్లా సూపర్నెంటులు జిల్లా మేజిస్ట్రేటుతో సంప్రదించి దాఖలు చేయవచ్చును. ముఖ్యమయిన కమ్యూనిస్టునాయకులపై సెక్యూరిటీ చర్యలు తీసుకోవచ్చును. జిల్లా మేజిస్ట్రేటులును, మదరాసు పోలీసు కమిషనరును, ప్రజాశాంతికి భంగం కలిగించునని అనుమానమున్నపుడు కమ్యూనిస్టుసభలను ఊరేగింపులను నిషేధించుటకు వెనుదీయరాదు."

ఈ ప్రశ్నకు జవాబుచెప్పుట ప్రజాక్షేమమునకు విరుద్ధమని ప్రధాని నెప్పెను. కమ్యూనిస్టుసభలన్ని నిషేధింపలేదనియు, ముందుగ కమ్యూనిస్టు నాయకులను సంప్రదించలేదనియు చెప్పిరి.

రాజఖా-ఇటువంటి ముఖ్యమయిన వుత్తరువులు కమ్యూనిస్టులు చేతికి ఎట్లు చిక్కినవో ప్రధానిగారు విచారించిరా?

ప్రధాని-విచారణ చేయవలసిందే. ప్రతి ప్రభుత్వశాఖయందు తమ సి. ఐ. డిలు వున్నారని కమ్యూనిస్టులే యెచటో చెప్పియున్నారు.

సలాంగారు-కాంగ్రెసు పార్టీ వారే యిటువంటి రహశ్యాడాక్యుమెంటులను బొంబాయిలో సంపాదించలేదా?

స్పీకరు—ఆ ప్రశ్న అప్రస్తుతం.

పి. వెంకటేశ్వర్లు-అట్లాంటి సర్క్యులరు లేదని ప్రభుత్వంవారు ప్రకటించిరా? ప్రధాని-లేదు.

విద్యార్థుల సంస్థలకుగాని, ముస్లిములీగు సంస్థకుగాని, యితర సంస్థలకుగాని సంబంధించిన వుత్తరు విలాంటిది వేరొకటి వుందాయని పి. వెంకటేశ్వర్లుగా రడుగ, కమ్యూనిస్టుల సందర్భంలోనే అసాధారణ పరిస్థితు లేర్పడినందున, అసాధారణ చర్యలు తీసుకోవలసివచ్చిందికాని యింకే పార్టీకి యిట్టిచర్య అనవసరమని, పార్టీ విచక్షణ గమనింపక ఎవరు అసాధారణ అక్రమాలకు గడంగినా యిట్టి చర్య కైకొనబడునని, ప్రధాని ఉపప్రశ్నలకు బదులుగ చెప్పిరి.

భ్రాతృయుద్ధంవల్ల కలుగ మహానర్థముల గ్రహింపుడ

మహాత్ముని ప్రార్థనసభలో గఫార్‌ఖాన్ ఉద్బోధ

పాట్నా, మార్చి 16: 'భారత దేశముయొక్క శుభ్రకీర్తికి కలంకము దెచ్చుచున్న భ్రాతృయుద్ధమువల్ల కలుగు మహానర్థములను గ్రహింపుడు. సరసత్వము, శాంతి, సుహృద్భావము మరల నెలకొనుటకు సర్వప్రయత్నములు గావింపుడు.' అని ఖాన్ అబ్దుల్ గఫూర్ ఖాన్‌గారు బాంకిపూరు మైదానములో మహాత్ముని ప్రార్థనానంతర సభలో నుపన్యసించుచు హిందువులను, మహమ్మదీయులను, సిక్కులను దేశహితైషులగు వారి నందరిని ఉద్బోధించెను.

కలకత్తానుండి నవఖాళీ, నవఖాళీ నుండి బీహారుకు, బీహారునుండి పంజాబు, సరిహద్దురాష్ట్రములకు వ్యాపించిన ప్రచండతాపవేళ, దౌర్జన్యనీలమేఘముల మధ్య తనకు వెలుగుకనబడకుండెనని ఖానుగారు చెప్పుచు ఈ అల్లరులవల్ల కలుగు మహానర్థముల విషయమై హిందూ ముస్లిమ్, సిక్కుప్రజలు గాఢముగా నాలోచింపవలెనని, తాము తమకు కలుగజేసికొనుచున్న హాని నిగ్రహింపవలసినదని కోరిరి.

ప్రేమచేత సాధింపవలసిన పనులను ద్వేషంచేత, పశుబలంచేత సాధింపగూడదని ఆయనచెప్పుచు, దౌర్జన్యము, ద్వేషంచేత సాధింపబడిన పనులు స్థిరంగా నుండవని, పాకిస్థానును సైతము ప్రేమచేతను, అహింసచేతను సాధింపవచ్చుననెను. దౌర్జన్యంవల్ల పాకిస్థాను స్థాపన సాధ్యమగునా యను విషయము సంశయాస్పదమని చెప్పుచు ఒకవేళ సాధ్యమైనను అది స్థిరముగానాని, ప్రయోజనకరంగానాని వుండదని ఖానుగారు ప్రకటించిరి. 'పశుబల ప్రయోగమువల్ల సర్వనాశము, దుర్భర కష్టములు కలుగుటతప్ప దేశమునకుగాని దానిలోనివసించు వివిధ పక్షములు, మతములవారికిగాని యెట్టి ప్రయోజనమూ కలుగదనిరి. పశుబల ప్రయోగమువల్ల ఐరోపాఖండ దేశములు తగాదాలను పరిష్కరించుకొన ప్రయత్నించుచుండెనని అందువల్ల రెండు ఘోరయుద్ధములు జరిగెనని ఖానుగారు చెప్పుచు, ఇట్టి దుర్దశ తమ దేశమునకు పట్టవలెనని ఏమరుపునకు లోనైన భారతీయులైననుసరే కోరునని తాను నమ్మజాలకుండెనని. 15మాసములలో బ్రిటిషువారు భారత దేశమును వదలి వెళ్లుచుండుటచే భారతీయుల బాధ్యతలు హెచ్చుచుండెనని, శాంతియుతంగా జీవించవలెనా లేక మాటి మాటికి ఒండొరులతో కలహించుకొనుచుండవలెనా అను విషయమును భారతీయులు నిర్ణయించుకొనవలెననిరి.

ప్రధానికి రాష్ట్రపతి ఇచ్చిన సందేశంపై అసెంబ్లీలో చర్చ

లీగ్‌సభ్యుల విమర్శలకుప్రకాశంగారిసమాధానం

మద్రాసు, మార్చి 18: బడ్జెట్ డిమాండ్ల చర్చ నిమిత్తం అసెంబ్లీ నేడు స్పీకరు శివషణ్ముగం పిళ్లైగారి అధ్యక్షతను సమావేశమైంది. ప్రశ్నల అనంతరం మంత్రుల జీతాలకు సంబంధించిన డిమాండ్‌పై నిన్న ప్రారంభమైన చర్చ తిరిగి సాగినది.

బడ్జెట్‌ను పూర్తి కానివ్వవలసిందని కాంగ్రెసు అధ్యక్షుడు కృపలానీ ప్రకాశంగారికిచ్చిన తంతీ ప్రస్తావనను హామీద్ గారు తీసుకొనిరాగా ప్రకాశంపంతులు గారు ప్రత్యర్థుల విమర్శల కన్నింటికీ సమాధాన మొసగిరి.

కుమారరాజా సర్ ఎం. ఎ. ముత్తయ్య చెట్టిగారు కాంగ్రెసు ప్రభుత్వవిధానముల సమర్థించలేకున్నామనియు, వ్యవసాయజీవుల ఉద్ధరించెదమని వారినెత్తిన పన్నుభారమును వేయుచున్నారనియు, తెలిపిరి. భైతు అన్నమాట పట్టిదైనదనియు, భూమిని నాగలి చేబట్టి దున్నువారు హరిజనులనియు, భైతులు వారిని ఉపయోగించుకొని లాభించుచున్నారనియు తెలిపిరి. కాంగ్రెసుపార్టీలోని 30 మంది హరిజనులూ ఏమీచెయ్యలేరనియు, తాము చేసినంతగూడా వంద ఏళ్ల వరకూ కాంగ్రెసువారు చెయ్యలేరనియు, కనీస వేతనమును నిర్ణయించవలెనని పట్టుపట్టవలెననియు కోరిరి.

30 మందిలో తమను చేర్చవలదనియు, తమ ప్రేరణపైనే కనీసవేతన నిర్ణయ సంఘము నియమించబడినదనియు స్పీకరు గారు చెప్పిరి. జాతీయ మొన్నచెదమనుమాటలు చెప్పుట కన్న ఏమి చేసెదరో ఎటులచేసెదరో చెప్పవలెననిరి. రెవెన్యూబోర్డు చాలా అవసరమైనదనియు, దానిని రద్దుచేయుటకు కాలము రాలేదనియు, దానిని ఉంచవలెననిరి. ప్రభుత్వము మారినప్పుడల్లా అనేక పద్ధతుల పరిశీలనకని సంఘముల నియమించుట జరుగుచున్నదనియు, కాని జరుగుచున్నపని కనిపించుటలేదనిరి. శాసనములను త్వరపడి చేయరాదనియు, ఆలోచించి వ్రతికక్షులకు తగిన అవకాశ మివ్వవలెననిరి. మంత్రులు ఆలోచిస్తాము, విచారిస్తాము, చూస్తాము అనేధోరణిలో సమాధానము లిచ్చుట మానవలెననిరి. మంత్రులు ఊకదంపు ఉపన్యాసాలు తగ్గించాలనిరి.

స్పీకర్:— ప్రతిపక్ష సభ్యులుగూడా ముత్తయ్యచెట్టిగారు: తప్పకుండా విద్యావ్యాప్తి సందర్భమున ప్రభుత్వము విఫలమైనదనిరి. ఉపాధ్యాయులకు హెచ్చు జీతములు ఇవ్వవలెననిరి. న్యాయకార్యశాఖల విభజనను త్వరితము చెయ్యవలెననిరి. స్థానికసంస్థల ఎన్నికను వాయిదా వేయుటను ఖండించిరి. పార్టీ వ్యవహారాలు తెలియేవరకు ప్రాతలోర్డులనే కొనసాగించవలసింది. విశ్వాసరాహిత్య తీర్మానం విషయమై తమ అభిప్రాయాలను తెలుపుట కవకాశము లభించి యుండనందున ఈ సందర్భమున ఆప్పుడు ఏమి చెప్పదలచుకొన్నానో అదంతా యిపుడు చెప్పితిననిరి.

అబ్దులు హమీదుఖానుగారు, మంత్రివర్గం స్థిరంగా నుండదని వారికే తెలుసుననియు, రాజీనామానిచ్చిమంత్రులుతాము నిడినిపోవుటకు కారణాలు యీ సభకు తెలుపవలసిందనియు నుడివిరి. ఈ సభలో డెమాక్రసీ పనిచేయుటలేదు. కాంగ్రెసు పార్టీ సభ్యులసంఖ్య అత్యధికంగా నుండుటే అట్టిభావం కలిగించుచున్నది. ప్రజలు తిరిగి ఎన్నికలు జరిగినపుడు యీ విషయం గమనించాలి. ఒకసారి ఎన్నుకొనబడిన శాసనసభ్యులు తిరిగి ప్రజాభిప్రాయం గమనించక నిర్లక్ష్యంగా ప్రవర్తించుటను, ఓటరులు గమనించి కాంగ్రెసువారిని ఎన్నుకోవడం పొరపాటని గమనించకపోరు. పార్టీలో ఎన్నో ముఠాలుగలవు. ఉద్యోగవ్యామోహమే దీనికి కారణం. ఈ సభావ్యవహారాలగూర్చి బయటవారు ఎంత పెద్దవారయిన, సలహాలుగాని ఉత్తరువులుగాని యీ సభకు చేయరాదు. కాంగ్రెసు అట్లు చేసెను.

కాంగ్రెసు అధ్యక్షుని జోక్యం

అధ్యక్షుడు:—కాంగ్రెసు అధ్యక్షుడు నాకేమీ చెప్పలేదు.

హా. ఖాను:—ప్రధాని బడ్జెటు చర్చ ఉత్తమస్థాయిలో నుండమని తంతివార్తి పంపెను.

కరంతు:—అధ్యక్షుని తంతి పార్టీకి సంబంధించినంతవరకు వివాదాలుండకూడదని సూచించినది.

ఇస్మేలు:—తంతివార్తలో "బడ్జెటు చర్చ" అని కలుగునాని పార్టీప్రసక్తి లేదు.

ప్రధాని:-కాంగ్రెసు అధ్యక్షునికి పార్టీ పక్షస్థులగూర్చి నేను ప్రశ్నే, గ్రూపునాయకులకు ఉత్తరువుచేయమని కోరగా, దానికిబదులుగా తంతినిచ్చెను. అది కేవలం పార్టీకి సంబంధించినదే. కనుక గౌ॥ సభ్యుడు ప్రశ్నలోనుండనక్కరలేదు.

హా. ఖాను:-కాంగ్రెసు అధ్యక్షుడుకు తనపార్టీ సభ్యులలో విశ్వాసంలేదని స్పష్టమయినది.

స్పీకరు:-ఆ పార్టీతో మీకేమీ సంబంధంలేదు. కనుక ఆ ప్రసంగం అవసరం.

ఇస్మేలు:-నేటి బడ్జెటు చర్చ కాంగ్రెసు అధ్యక్షుడు కొనసాగింపమని కోరుటచే జరుగలేదా?

స్పీకరు:-ఎవరో ఎ. లేక బి, అనువారు ఉత్తరువుచేసినందున యీ సభ జరుగుటలేదు. నియోజకవర్గముల యందు మసకుగల విధి నిర్వహించుటకు, గవర్నరు నిర్ణయించినప్రకారం చర్చ జరుగుచున్నది.

హా. ఖానుగారు ఉపన్యాసం కొనసాగిస్తూ పత్రికాపంపక శాఖపై నిందలగూర్చి ప్రధాని ఎట్టిచర్య తీసుకోలేదు. ఆ శాఖయందు ఒక చిన్నకూటం అధికారం వహించి తమ స్వంతఆర్థిక వ్యవహారించుచున్నారు. ప్రభుత్వంవారు అన్ని అల్పసంఖ్యాకులకు సంతృప్తికరంగా ప్రవర్తించలేదు: ముస్లిము ఉన్నతోద్యోగులు సెక్రటేరియటులో లేరు. పబ్లికుసర్వీసు కమిషను సభ్యునిగ ముస్లిముని నియమించాలనిరి. ప్రభుత్వంవారు గృహపరిశ్రమలను ఉద్ధరించుటతో దృష్టి నొందుచున్నారు. ప్రభుత్వంవారి పత్రికలే వారివిధానం బలపరచలేదు.

ప్రధాని: ప్రభుత్వానికి స్వంత పత్రికలు లేవు.

హా. ఖాను: జాతీయ పత్రికలు కాంగ్రెసుపార్టీ విధానమును బలపరుచుట లేదేమని నా సందేహము.

పత్రికలు స్వలాభపరుల పత్రికలని ప్రధాని చెప్పెను. పత్రికలు ప్రజాభిప్రాయాన్ని తెలుపలేదా. ఇదివరకు ఈపార్టీని బలపర్చలేదా? ప్రభుత్వం ఆ పత్రికల అభిప్రాయాన్ని గమనించి సవరించుకోవాలి. డబ్బుచాలనిస్థితి ప్రభుత్వంవారే, గ్రామాలలో ఎక్కువఖర్చు పెట్టుటచే కలిగినది. ప్రభుత్వంవారు ప్రవేశపెట్టిన చట్టాలుగూడ సెలెక్టుకమిటీలవర్చు ఫార్సు వలెనుండి. ఆంధ్ర విశ్వవిద్యాలయ సవరణ చట్టాలు. మా పార్టీవారు ప్రవేశపెట్టదలచగా, ప్రభుత్వంవారు నిరాకరించి, మిట్టరుపలె ప్రవర్తించిరనిరి. సభ ఘనహారములకు లేచిరి.

మద్రాసు మంత్రివర్గ వివాదం

అధికసంఖ్యాకులదే తుదినిర్ణయం అని కృపలానీ

తిరుచూరు, మార్చి 17: ఒక పత్రికా ప్రతినిధులు సమావేశంలో నేడు ఆచార్య కృపలానీ మద్రాసు మంత్రివర్గ సమస్యను గురించిన ఒక ప్రశ్నకు సమాధాన మిస్తూ, కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీలోని వివిధ వర్గాలమధ్య సమాధానం కుదరని పక్షంలో అధిక సంఖ్యాకుల నిర్ణయమే అంగీకరింపబడుతుందనీ దీనికి విరుద్ధంగా పార్టీని యెవరూ బలవంతం చెయ్యబోరనీ తెలియచేశారు.

పొట్టి శ్రీరాములుగారి నిరశనవ్రతం

మదరాసు, మార్చి 18: శ్రీ పొట్టి శ్రీరాములు గారు, శాసనసభ్యులు అధికార వ్యామోహముతో తగవులాటలు మాని ఐకమత్యంతో ప్రవర్తించకుండినచో 18 వ తేదీనుండి నిరశనవ్రతం చేయవలసితినని, సూచించుచు అచ్చుకాగితం విన్నపం శాసనసభ్యులందరికి పంచిపెట్టిరి. "రాష్ట్రపతి మీ తగవులు పరిష్కరింపలేకపోయినానని ఒప్పుకున్నాడు. మీరు అధికార పదవులకు ప్రాకులాడుచున్నారని అతనన్నాడు. కనుక అతని అభిప్రాయం మార్చుకొనేటట్లు చేయాలి. మీ చర్యవల్ల కాంగ్రెసు గౌరవం తెచ్చుచున్నది. నా ఉపవాసంవల్ల దైవం మీకు జ్ఞానం కలిగించునని ఆశించుచున్నాను" అని ఆత్మను ఆ విన్నపంలో సూచించెను.

బెంగాలు గ్రామంలో పోలీసులపై బాంబులు

కలకత్తా, మార్చి 18: పట్టుబడకుండా తప్పించుకొని తిరుగుతున్న కొంతమంది దుండగీళ్లను వెతకడానికి పోలీసుభటులు కొందరు నాడియా జిల్లా శాంతిపూర్ గ్రామంలో ఒక ఇంట ప్రవేశించేసరికి, ఆ పోలీసు భటులపైనే బాంబులువిసిరారు. పోలీసులు కాల్పులు సాగించారు. ఆ ఇంటిలో వున్నవారుకూడా ఎదురు కాల్పులు జరిపారని హిందూస్థాన్, స్టాండర్డ్ పత్రిక ప్రకటన తెలియజేస్తున్నది. మూడు గంటల సేపు ఈ కాల్పులు జరిగినవి. చివరకు కావలసినవారు పట్టుపడ్డారు. ఆరుగురిని అరెస్టుచేశారు. అరెస్టుయినవారి శరీరాల మీద తుపాకిసుండ్ల గూట్లు, లాఠీదెబ్బల గాయాలు వున్నవి.

జపాన్‌పై సైనిక ఆధిపత్యం విరమింపవచ్చునని మెకార్థర్ ప్రకటన

టోకియో, మార్చి 17: వీలైనంత త్వరలో జపానును సమష్టి రాజ్యసమితి నాన్-మిలిటరీ ఆధిపత్యానికి వప్పగించి, ప్రస్తుతంఉన్న మిత్రమండలి సర్వసైనికాధి పత్యాన్ని రద్దుచేయాలని" జపానులో మిత్రమండలి సర్వసేనానిగాఉన్న జనరల్ డగ్లస్ మెకార్థర్ సూచించాడు.

ప్రపంచానికి అత్యావసరంగా ఉన్న వస్త్రాలను, కొంత తక్కువ సరిమితిలో సిల్కులను జపాను సరఫరా చేయగలిగే స్థితిలోఉంది. అందుచేత, మిగతా ప్రపంచదేశాలతో జపాను స్వేచ్ఛావ్యాపారాన్ని సాగించడానికి అనుమతించాలి. ఈ వ్యాపారం ప్రైవేటు వర్తకులద్వారా సాగకమంచిది.

"జన్మనీని అధఃపాతాళానికి త్రొక్కివేయాలనేది ప్రస్తుతం సమస్యగాదు. మళ్లీ జర్మనీని ఎలా అభివృద్ధిచేయాలా అనేదే యిప్పటిసమస్య" అని కౌమన్సుసభలో చర్చిలు చేసిన ప్రకటనను ఉదహరిస్తూ, జపానులో తన ఆశయంగూడా అదేనని మెకార్థర్ అన్నాడు.

జపానుతో సంధిఒడంబడిక చేసుకోవడంతో, జపానుకు మిత్రమండలి సలహా యివ్వగూడదనిగాని, లేక మార్గదర్శకంగా ఉండకూడదనిగాని కాదు. కత్తిమీద పిచిత్తయేమోయనుకొనుటకు అవకాశం ఉండరాదు. జపానులో సంధిచేసుకొన్న వెంటనే యీ మిత్రప్రభుత్వం అంతరించాలి. అందుకు పక్షపాతంగూడా యీ సంధిఒడంబడిక సాధనకు అనుకూలంగానే ఉన్నాయి.

చైనాసమస్యపై చర్చకు బెవిన్ నిరాకరణ?

మాస్కో, మార్చి 17: అగ్రరాజ్యసమష్టియ విదేశాంగ మంత్రుల సమావేశంలో చైనా సమస్యపై క్షణజ్వరపాలని మాలటోవ్ చేసిన సూచనను, బ్రిటిషు విదేశాంగమంత్రి ఎర్నెస్టు బెవిన్ తన సమాధానాన్ని యివ్వాళరాత్రి అందకీశానిని యిక్కడి అధికారిక వర్గాలు విశ్వసిస్తున్నాయి.

బెవిన్ సమాధానానికి సంబంధించి వివరాలేమీ తెలియలేదు.

ట్రాములు, మోటార్ల పనివారి సమ్మె

చెన్నపురి, మార్చి 18: బకింగ్‌హామ్ అండ్ కర్నాటిక్ మిల్స్ కార్మికులసమ్మెపట్ల సానుభూతి సూచనగా నేడుదయం 10 గంటలనుంచి సమ్మె జరపనున్నట్లు చెన్నపురి ట్రాములు, మోటార్ల పనివారు తెలియచేశారు. కాని తెల్లవారినదే మొదలు నగరంలో కొద్ది ట్రాములు, బస్సులు మాత్రమే నడిచినవి. క్రమంగా 10 గంటలయ్యేసరికి పోలీసువారు డ్రైవర్లపట్ల నిలకగా నడిచిన కార్ల సంఖ్య హెచ్చినది.

బస్సు కార్మికసంఘ కార్యదర్శి ప్రకటన

చెన్నపురి మోటారుడ్రైవర్ల సంఘ కార్యదర్శి శ్రీ యం. నీలాకంఠనాయుడు గారొక ప్రకటనలో, నేటి సమ్మె తమ సంఘం నిర్ణయించినది కాదనీ, కొందరు వదంతులను పుట్టించారనీ, చూళై, రాయపురం మొదలైన ప్రదేశాలలో బస్సులపై రాళ్ళురువ్వారనీ తెలుపుతున్నారు. ఉదయం 7-30 గంటలవరకూ ట్రాములు నడవనిమాట వాస్తవమే. కాని బస్సు కార్మికులట్టి నిర్ణయమేదీ చెయ్యలేదు.

అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (బొంబాయి) ఆదేశానుసారం కొందరు మోటారుడ్రైవర్లు బకింగ్‌హామ్ కర్నాటిక్ మిల్స్ కార్మికుల సమ్మెపట్ల సానుభూతిసూచకంగా సమ్మె చేశారు. కాని సంఘం ఆదేశంపై 11-15 గంటలకు అందరూ పనిలోచేరారు.

అయితే పైమిల్లుకార్మికులపట్ల సానుభూతి చూపుటకు మార్చి 29 వ తేదీన సమ్మెజరుపుటకు మద్రాసు మోటారు డ్రైవర్లసంఘం 15 వ తేదీ సమావేశంలో నిశ్చయించిందని ప్రకటన తెలుపుతున్నది.

ఆంధ్ర విజ

న్యూయార్కు దూది మార్కెటు

న్యూయార్కు, మార్చి 17:

		మే	34.59/34.63
జూలై	32.61/32.61	అక్టోబరు	29.65/29.66
డిశంబరు	28.77/28.77	జనవరి	28.62/28.62
మార్చి	28.27/28.27	మే	27.79/27.79
జూలై	27.22/27.22		

మిడ్లింగ్ హోజరు 35.99

మే	(గరిష్ఠధర)	34.77
	(కనిష్ఠధర)	34.49

మే వాయిదా ధరలు

నేటి ప్రారంభం వెల		34.55
ముగింపు వెల		34.59

ఉగాదికి



కాపీ ఆఫీసు అడ్రసు

2, Washermen Alley, Madras 1.

కార్బన్ పేపర్లు

మేరొందిన మా "బ్లైటన్ బ్రాండ్" కార్బన్ పేపర్లు, తదితర స్టేషనరీ సామానులకు యేజంట్లు కావలెను. మంచి కమీషను, జీతము. యివ్వబడును రు 5/-లు పంపితే మూడురకాల కలము, పెన్సిలు కార్బన్ పుస్తకాంపిలుగా పంపబడును. వివరములకు:

Kapur Chand & Brothers,
(Whole Sale Stationers & General Merchants)
P. O. Box No. 1255, Bombay.

బహిరంగ అమ్మకము

గవర్నమెంటు వేలముదారులైన చారీ అండ్ కంపెనీవారిచే, మద్రాసులోని D.R.C.(D)వారి యిన్‌స్ట్రక్షన్సు క్రింద, యీనెల 20-వ తేదీ ఉ॥ 10 గంటలకు మద్రాసు మౌంటు రోడ్డు, ఆర్డినెన్సు క్లోతింగ ఫ్యాక్టరీవద్ద భారీ ప్రమాణములలో గోనెసంచులు, చిత్తుకాగితాలు, చెడిపోయిన మట్టింగు సర్దులు, బ్రాజర్సు, కటోపీసులు, కాటన్ కటింగులు, పేపర్ మాన్యుఫాక్చరర్లకు బాగా పనికి వచ్చునవి, యింకా, ఖాళీ కంటెయినర్లు, వేస్టు స్టోరులు, ఫర్నీచరు, మిగిలిపోయిన పరికరాలు, సరుగుడు దుంగలు, 4 మెందలు 21 అడుగులు పొడుగు గలవి యింకా వుపయోగకర మగు యితర సామానులు బహిరంగ వేలములో అమ్మబడును.

నోటీసు

మద్రాసు స్మాల్ కాజు కోర్టులో
దావా నెం. 8993 ఆఫ్ 1946.
వాది: పి. ఎస్. త్యాగరాయ చెట్టి.
ప్రతివాది: వాలిటి సంపత్ చెట్టి,
తొట్టిపేటగ్రామం, నూజివీడుపేట.

ప్రతివాదికి యిందు మూలమున తెలియజేయునదేమనగా, పై దావా 21-3-47 తేది వుదయము 10-45 గంటలకు ప్యూని జడ్జిగారి యెదుట విచారణకై వాయిదా వేయబడినది. ఆ రోజు ప్రతివాది కోర్టులో హాజరు కానిచో, ఆతని పరోక్షమున దావా పరిష్కరింపబడును.

పి. రామానుజాచారి,
వాది అడ్వొకేటు.

టెండరు నోటీసులు

తెనాలి మునిసిపాలిటీ

తెనాలి మునిసిపాలిటీలో ఊర రోడ్డువును మట్టితో పూడ్చుటకు సీల్డు టెండర్లు 25-3-47 తేదీ సాయంత్రము 4 గంటలవరకు తెనాలి మునిసిపల్ కమీషనర్‌గారిచే తెనాలి మునిసిపల్ ఆఫీసులో తీసికొనబడును.

ఎస్టిమేటు మొత్తము రూ 10,550/-

టెండరు డిపాజిట్టు, ప్లానులు వగైరా వివరములు తెనాలి మునిసిపల్ ఆఫీసులో ఆఫీసు వేళచియందు కాలమున తెలుసుకొనవచ్చును.

మునిసిపల్ ఆఫీసు, తెనాలి. 15—3—47. } కమీషనర్, తెనాలి మునిసిపాలిటీ

LEPROSY & LEUCODERMA

Acute or chronic - partial or all over the body, treated successfully by our safe sure world - wide reputed Herbal home - treatment in four weeks Particulars on request.

KAMALA WORKS (A. P.)
Panchpota, Bengal.

శాంతి ఒడంబడికలు

చిన్నరాజ్యాలకు ప్రమేయం ఉండాలి

బ్రిటిష్ ప్రతినిధి ప్రతిపాదన

మాస్కో, మార్చి 17: జర్మనీ సంధి ఒడంబడికలకు సంబంధించి, ఏర్పాటయ్యే మిత్రమండలి శాశ్వతసంఘాలలో, అగ్రరాజ్య చతుష్టయంతోపాటు, యీ రాజ్య చతుష్టయంతోపాటు, మిగతా మిత్రమండలి రాజ్యాల ప్రతినిధులకుగూడ ప్రాతినిధ్యం ఉండాలంటూ, బ్రిటిషుప్రతినిధి యివ్వాళ, విదేశాంగ మంత్రుల స్పెషల్ డిప్యూటీస్ సమావేశంలో ఒకసూచన చేశాడు. ఈ సూచనను వెంటనే సోవియట్ ప్రతినిధి అండ్రీవిషిన్స్కీ ప్రతిఘటించాడు. మిత్రమండలి శాశ్వతసంఘాల యేర్పాటు గురించి బ్రిటిషు ప్రతినిధి విలియం స్ట్రాంగ్ యీదినువ సూచన చేశాడు.

"జర్మనీ సంధిఒడంబడిక సంబంధించి యేర్పడే నాలుగు మిత్రమండలి శాశ్వత సంఘాలలో, అగ్రరాజ్య చతుష్టయ ప్రతినిధులు, యే యే మిత్రమండలి రాజ్యాలకు వీటిలో ప్రాతినిధ్య ముండాలని నిర్ణయించబడునో, ఆరాజ్యాల ప్రతినిధులువీటిలో పాల్గొనాలి. ప్రతిసంఘము,ఒక అధ్యక్షుణ్ణి ఎన్నుకోవాలి. ఈ నాలుగు మిత్రమండలి శాశ్వతసంఘాలు, 1. జర్మనీ రాజకీయ, రాజ్యాంగ వ్యవస్థా నిర్మాణానికి సంబంధించింది,2. ప్రాదేశిక పునర్విభజన తత్సంబంధమైన యితర సమస్యలకు సంబంధించినది. 3. ఆర్థిక వ్యవస్థకు సంబంధించినది, 4, నిరాయుధము, సైనిక విచ్ఛిత్తికి సంబంధించినది.

ఇప్పుడు బ్రిటిషు ప్రతినిధి చేసిన సూచన, చాలా విశాలమైనది. అగ్రరాజ్య చతుష్టయంతోపాటు యీ సంఘాలు ఒక్కొక్కదాంట్లో 18 మిత్రమండలి రాజ్య ప్రతినిధులు పాల్గొనే అవకాశ ముంటుంది. అంటే ఒక్కొక్క సంఘంలో 22 మంది ప్రతినిధు లుంటారన్నమాట. అధ్యక్షుడు ఎన్నుకోబడాలనే నిబంధన ఉండుటచే అగ్రరాజ్యాల ప్రతినిధులనేగాక మిగత మిత్రమండలి రాజ్య ప్రతినిధులలో ఎవరినైనా అధ్యక్షుడుగా యెన్నుకొనే అవకాశమున్నది.

బ్రిటిషు ప్రతినిధి ఆశయంతో తానేకీభవిస్తున్నానని, కాని ఆయన సూచనకు సంబంధించిన వివరాలకు సంబంధించిమాత్రం ఏ విధమైన ఒప్పందాలకు లోనుగాలేమని అమెరికా ప్రతినిధి రాబర్టు మర్ఫీ అన్నాడు.

బ్రిటిషు ప్రతినిధి విలియంస్ట్రాంగ్ సూచనను, సోవియట్ ప్రతినిధి ఆండ్రీ విషిన్స్కీ తీవ్రంగా ప్రతిఘటించాడు. ఈ సంఘాలలో మిత్రమండలి రాజ్యాలన్నిటికీ ప్రాతినిధ్యమిస్తే యిది ఒక పార్లమెంటుగామారి యెప్పుడో యిదమిత్థమైన నిర్ణయాలకు రాకుండా మొండిచెయ్య జరగడం వినా వేరేమీ ఉండబోదని అసలు యీ సూచన పోట్సుడాం ఒడంబడికకు విదేశాంగమంత్రులు తమ డిప్యూటీలు కిచ్చిన ఆదేశాలకు భిన్నంగా ఉందని విషిన్స్కీ అన్నాడు. యే సంఘాని కాసంఘం అధ్యక్షుణ్ణి ఎన్నుకోవాలనే సూచనను గూడ యీయన ఆక్షేపించాడు. ఈ సంఘాలపై అగ్రరాజ్యాల ఆధిపత్యం ఉండాలని యీయన అన్నాడు.

బ్రిటిషు ప్రతినిధి సూచనపై చర్చ పూర్తిగాకుండానే యివ్వాళ జర్మన్, డిప్యూటీల సమావేశం ముగిసింది. ఇంతకు పూర్వం, మిత్రమండలి సమాచార, సలహా సంఘాల నిర్మాణం విషయమై జర్మన్ డిప్యూటీలు చర్చించారు. ఈ సంఘాల యుద్ధంలో జర్మనీకి వ్యతిరేకంగా మిత్రమండలికి అండగా నిల్చి పోరాడిన అన్ని దేశాలకు ప్రాతినిధ్యం ఉండాలని అమెరికా ప్రతినిధి వాదించాడు.

కాని, కేవలం జర్మనీపై యుద్ధం ప్రకటించినంతమాత్రాన ఆయా దేశాలకు యీసంఘాలలో ప్రాతినిధ్యం ఉండటం అనుచితమని విషిన్స్కీ (రష్యన్ ప్రతినిధి) అన్నాడు. ఫ్రెంచిప్రతినిధి మాన్‌విల్లీ మాట్లాడుతూ, యీ సంఘాలలో ప్రాతినిధ్యం ఉండాల్సిన రాజ్యాలను రెండుతరగతులుగా విభజించాలని, ఒకటి, జర్మనీపై యుద్ధం ప్రకటించిన రాజ్యాలు, రెండు జర్మనీతో రాజకీయసంబంధాలను తెగతెంపులు చేసుకొన్న రాజ్యాలు. కాని యీ అంశాలపై జర్మన్ డిప్యూటీలమధ్య లేఖిగమయిన అంగీకారం కుదరలేదు.

పోతే ఆస్ట్రియా సంధి ఒడంబడికకు సంబంధించినయుక్తులైన స్పెషల్ డిప్యూటీస్ సమావేశంగూడా జరిగింది. ఆస్ట్రియా సంధిపత్రంలో, సైనిక, నైమానిక క్లాజులకు సంబంధించి, డిప్యూటీలమధ్య అంగీకారం కుదరకుండాఉన్న అంశాలను తొలగించడానికి కించిత్ప్రయత్నం జరిగింది.

ఆస్ట్రియా పౌరవిమానయాన అభివృద్ధిని లేమాత్రము నిరోధించకూడదంటూ, అమెరికాప్రతినిధి చేసిననూచనపై అంగీకారం కుదిరింది.

నెహ్రూ ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

నేను చూసికలిగినంతవరకు పైనికాధికారులు చాలా చురుకుగాను, శీఘ్రముగనూ పనిచేయుచున్నారని నెప్పగలను.

"పంజాబ్ సంక్షోభమునకు, రాజకీయములకు సన్నిహిత సంబంధ మున్నదని నేను అభిప్రాయపడుచున్నాను.

"భారతదేశము సంపూర్ణ స్వాతంత్ర్యలక్ష్యమును చేరగలదు. ఇంతవరకు జరిగిన సంఘటన లేమీకూడ ఆగతిని మార్చలేవు.ఆ సిద్ధిని నివారింపలేవు."

తన పంజాబు పర్యటనము అనుభవముల వివరింపదలచితినని సూచించుచు పండిట్ నెహ్రూ ఈ విధముగ ప్రకటించెను:

"నేను అత్యంత విషాదహృదయ విదారక దృశ్యములు చూచితిని. మానవులు పశువులకంటెను నీచముగ ప్రవర్తించిరని ఇతరులవల్ల వింటిని. ఈ అల్లకల్లోలమును అరికట్టుటయె మొట్టమొదట జరగవలసినపని. ప్రమాదావస్థలో ఉన్నట్టి ప్రమాదభయముగల ప్రజలను వెంటనే సురక్షితముగ నుండగల ప్రాంతములకు చేర్చవలెను. ఎత్తుకొని పోబడిన స్త్రీలను వెంటనే వారివారిఇళ్లకు చేర్చవలెను. నిరాశ్రయులైనవారి సమస్య, స్థితిలప్రాంతముల పునర్నిర్మాణసమస్యతరువాత క్రమముగ పరిష్కారము కావలెను.

"ఏమి జరిగినప్పటికిని తత్తరపాటుకు అవకాశము, అవసరములేదు. అందులో పరిస్థితులు దాదాపు అదుపులో ఉన్న ఈ సమయమున అట్టిత్తరపాటు అనవసరము. అట్టి వాటు పనికి మాలిన పొరులనుచేగాక, ఇతరులకు ప్రమాదమును కలిగించువారుకూడ అగుదురు.

"ఈ దుస్సంఘటనలకు రాజకీయములకు సంబంధమున్నదని నేను భావించుచున్నాను. అంతకుమించి ఈవిషయమై నేను ఏమియు చెప్పదలచలేదు. కాని రాజకీయ వ్యవహారముల నీవిధముగ నిర్వహించునెడల అని రాజకీయములు కాజాలవు. మానవ నివాసముల ఎడారిభూములగచేయు ఆటలకే సంగ్రామ మేయగును. మానవుని కేమాత్రం వివేకం ఉన్నప్పటికి, తన రాజకీయలక్ష్యమేమైనను, దానిని సాధించుట కిది మార్గము గాదని గ్రహింపగలడు. అలాంటి ప్రయత్నములవల్ల సర్వనాశనము జరుగును.

"తమ రాజకీయ లక్ష్యములకొరకు ప్రజలు పోరాటము సాగింపవచ్చును కాని మానవత్వాన్ని కోల్పోక పరువు మర్యాదలతో ఆపనిచేయుట మంచిది. ఆ విధముగ వారు తమ రాజకీయ లక్ష్యముల సాధించుకొనుటకు ప్రయత్నింపవచ్చును.

"నినాదములుఅంటే పంజాబుకు చాలా ప్రీతి. నినాదాలు ప్రయోజనకరముగా ఉండగలసమయా లున్నవి. కాని ఈ నాడు మనకు కళ్లకుకట్టినట్లు వాస్తవిక పరిస్థితులు కన్పిస్తూఉండగా నినాదములు నిరర్థకము లవుతవి. ఇతరుల దూషించు నినాదములు గర్హ్యములు. నాశనమును కోరు నినాదములు చేయుటవల్ల అట్టివారు తాము భీరువులని ప్రకటించుకొనుచున్నారు.

"భారతదేశం సంపూర్ణ స్వాతంత్ర్యమును పొందనున్నది. అది అనివార్యము. భారతదేశములో ఒక భాగమైన పంజాబు గూడ అట్టిస్వాతంత్ర్యమునే అనుభవింపగలదు. మనం ఎన్ని తెలివితక్కువపనులు చేస్తున్నప్పటికి బ్రహ్మాండమైన చారిత్రకశక్తుల ప్రాబల్యం వల్ల మనం ఆ మార్గాన పురోగమిస్తున్నాము. కనుక ఆ మార్గమున గౌరవప్రదముగ, ముందుకు సాగవలసిన బాధ్యత మనపై నున్నది.

"పంజాబు కిటేవలి సంఘటన లాశ్చర్యకరమైనవి. ప్రజలు ఈ సంక్షోభంనుండి పాఠం నేర్చుకొని ప్రతీకారచర్యలకు గడంగకుందురుగాక. ప్రతీకారచర్యలవల్ల ద్వేషం హెచ్చి ఆ ద్వేషానలంలో అందరూ దగ్ధమైపోతారు.

"రానున్న గొప్పవ్యవస్థలో పాల్గొనుటకు మనం అందరం కలసిమెలసి ముందుకు సాగుదాము."

పంజాబ్ బాధితుల సహాయానికై పటేల్‌గారు ఏర్పాటుచేసిన నిధికి అవిరళముగ విరాళముల నిచ్చవలసిందని నెహ్రూ విజ్ఞప్తి చేసినారు.

డచ్ పత్రిక ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

కొల్పబడింది. వేలాది వేలుగా జర్మన్ శాస్త్రజ్ఞులను పరమాణుశాస్త్రం తెలిసిన వారిని రష్యాప్రభుత్వం కూలీలులాగా వినియోగించుకొంది. ముఖ్యంగా వీరందరూ పరమాణుశక్తి సాధన కార్యక్రమంలోనే నియుక్తులైనారు. ఓక్‌రిడ్జులో అమెరికన్లు నెలకొల్పిన పరమాణుశక్తి యంత్రాగారం తమదాని ముందెందుకు పనికి రానంత గొప్ప యంత్రాగారాన్ని సోవియట్లునిర్మిస్తున్నారు. పోయిన ఏప్రిల్‌లో ఆటం గ్రాడ్ వద్ద 300 మంది చనిపోయారు. దీనికి కారణం, రేడియోయాక్టివ్ కిరణాలుఆకస్మికంగా ప్రసారం కావడమే. ఈ కిరణాలు ఉక్కును చేదించుకొని లోపలికి పోయాయట. నీటి తటాకాలలోకి గూడా యీ కిరణాలు చొచ్చుకొని పోయాయని, వేలువేలు ప్రజలు భయకంపితులై పరుగెత్తారని తెలుస్తోంది. ఈ ఆటం గ్రాడ్ బైకాల్ సరస్సు ఉత్తర తీరంలో ఉన్నది. ఈ పరమాణు పరిశోధన స్థానాన్ని చాలా కట్టుదిట్టంగా రష్యనులు బందోబస్తు చేసిఉంచారు.

పరమాణు శక్తి పరిశోధనకన్న ఎక్కువగా, భయంకరమైన కాస్మిక్ కిరణాల రేడియో యాక్టివ్ అవకాశాలేమైనా ఉన్నాయాయని రష్యన్ శాస్త్రజ్ఞులు నిరంతరం పరిశోధన సాగిస్తున్నారు.ఈపరిశోధన కేంద్రాలు మధ్య ఆసియాలోని పామీరు పీఠభూమి ప్రాంతంలోను, హిమాలయ పర్వతాలలో నెలకొల్ప బడి ఉన్నాయట.

డివాక్సరాంట్ వ్రాసినగాథపై నిపుణులైన శాస్త్రజ్ఞులను సంప్రతించగా వారిదంతా నిజమేనని చెప్పారు.

హెండర్సన్ ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

భారతదేశంలో బ్రిటిషుసేనలు వున్నంత కాలం శాంతిభద్రతల రక్షణ మొదలైన కార్యకలాపాలకు అవిధిగా ఉపయోగపడితీరవలసిందే."

కెప్టెన్ గమ్మన్స్: భారతదేశ కేంద్ర ప్రభుత్వం తరపున బ్రిటిషుసేనలను ఈ విధంగా ఒకవర్గాన్ని నిర్బంధించడానికి ఉపయోగించుకునే అవకాశం ఇవ్వడం బ్రిటిషు ప్రభుత్వం అనుసరించదలచిన సూత్రాన్ని విధానరీత్యా గర్హ్యం కాదా?

హెండర్సన్: ఇది వాస్తవమైన అంశంకాదు కాబట్టి, దాన్ని నేను అంగీకరించలేక పోతున్నాను. ఈ బ్రిటిషు సేనలను ఏదో ఒక వర్గంమీద మాత్రమే ప్రయోగించడంలేదు. శాసన శిక్షాధికారుల అందరిమీదా ఉపయోగిస్తున్నారు. ఇది బ్రిటిషుసేనలు నిర్వహించవలసిన విధ్యుక్తాలలో ఒకటిగా వుండితీరాలి.

కర్నల్ గ్రాహమ్‌దంకన్, (కన్సర్వేటివ్): అమృతసర్‌లో మామూలుగా ఎక్కువ భారతీయ పటాలాలు వుంటవికదా? ఐనప్పటికీ ఒకపటాలం మాత్రమే లభ్యమైందని మంత్రి ఉద్దేశమా?

హెండర్సన్: ఔను. నాడు వచ్చిన వర్తమానం అది.

కెప్టెన్ గమ్మన్స్: 1948 మేనెలాఖరు వరకూ ఏ మతకలహం సంభవించినప్పటికీ దాన్ని అణచివేయడానికి బ్రిటిషు పటాలాలను ప్రయోగిస్తూ వుండవలసిందేనా?

హెండర్సన్: ప్రస్తుత ఏర్పాటు ప్రకారం భారతదేశంలో వున్నంతవరకూ బ్రిటిషుసేనలు శాంతిభద్రతల రక్షణలో తమ పాత్రను తాము నిర్వహించవలసిందే నని మాత్రం చెబుతున్నాను.

గాడ్‌ఫ్రే నికల్సన్: ఈ విషాదసంఘటనలకు చాలా విచారపడుతున్నామని చెప్పితే, సభ్యులందరి అభిప్రాయం అదే విధంగా వున్నదని నా నమ్మకం. ఇటీవల తాము ప్రకటించిన కొత్త విధానానికీ, ఈ దుస్సంఘటనలకు ఏదైనా సంబంధం వున్నదేమో బ్రిటిషు ప్రభుత్వం ఆలోచిస్తున్నదా?

ఈ ప్రశ్నకు హెండర్సన్ సమాధానం చెప్పడమా మానడమా అని సంకోచిస్తుండగా కన్సర్వేటివ్ సభ్యులు, సమాధానం చెప్పవలసిందే అని ఒత్తిడిచేశారు. "పీటితో ఏవిధమైన సంబంధమూ వున్నట్లు ఎవరు సూచించినా బ్రిటిషుప్రభుత్వం అందుకు ఏమాత్రం సమ్మతించదు" అని హెండర్సన్, ఖచ్చితంగా సమాధానం ఇచ్చాడు.

నికల్సన్: బ్రిటిషు ప్రభుత్వం తమ నూత్న విధానాన్ని ఆచరణలోపెడితే ఈ సంఘటనలవల్ల ఎట్టిఫలితాలు ఏర్పడతవో చెబుతారా?

హెండర్సన్: బ్రిటిషు ప్రభుత్వ నూత్న విధానాన్ని ఆచరణలోపెట్టడం భావ్యంకాదని ఎవరైనా అంటే, అట్టి సూచనతో కామన్సుసభ్యులు ఆమోదించరనే నా అభిప్రాయం.

రిచర్డు బట్లర్: (కన్సర్వేటివ్) పంజాబురాష్ట్రంలో త్వరలో బాధ్యతాయుత ప్రభుత్వం ఏర్పడేసూచన ఏదైనా వున్నదా?

హెండర్సన్: పంజాబు రాష్ట్రానికి చెందిన మూడు వర్గాలవారు బాగా ఉద్రిక్తులై వున్నారు. కాబట్టి ఈ సమయంలో ఈ ప్రశ్నకు ఇదమిత్థమని ఏ సమాధానాన్ని నేను ఇవ్వదలుచుకోలేదు.

బట్లర్: కనుచూపు మేరలో బాధ్యతాయుత ప్రభుత్వ స్థాపన అవకాశం ఏదీ కనబడడం లేదుకదా, ఈ పరిస్థితులలో భారతదేశంనుంచి హఠాత్తుగా పోతామని చెప్పడం బాధ్యతా రహితమైన విషయం కాదా? కన్సర్వేటివ్ పక్షంవారు ఈప్రశ్నను విని హర్షధ్వనులు చేశారు. ఐతే హెండర్సన్ సమాధానం ఏదీ చెప్పలేదు "ఈజనవరంపుకు బాధ్యత బ్రిటిషు సోషలిస్టు ప్రభుత్వానిది కాదా?" అని వాల్డ్రన్ స్మిడర్స్ వేసిన ప్రశ్నకు కూడా హెండర్సన్ బదులు చెప్పలేదు.

నికల్సన్: పంజాబులో సేనలను సమకూర్చు 93 కింద గవర్నర్ తన ప్రత్యేకాధికారాలను పురస్కరించుకొని జారీచేసినఉత్తర్వు ప్రకారమే ఉపయోగించారా? లేక కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారమా?

హెండర్సన్: ఈ సేనలు స్థానిక మిలిటరీ అధికారుల ఉత్తర్వుప్రకారం నడుచుకోవాలి. గవర్నర్‌కింద పనిచేసే సివిల్ ఉద్యోగుల ఆజ్ఞానుసారం ఈ మిలిటరీ అధికార్లు నడుచుకోవాలి.

నికల్సన్: సెక్షన్ 93 వున్నా లేకపోయినా రాష్ట్రశాంతి భద్రతల రక్షణ విషయంలో గవర్నరుకు విశేష బాధ్యత వున్నది కాదా?

హెండర్సన్: 93 వ సెక్షన్ కింద పరిపాలన సాగిస్తున్న కారణంగానే ప్రస్తుతం గవర్నరుకు ఈ విశేషాధికారాలు ఏర్పడినవి. ఇది లేకపోయినట్లయితే, రాష్ట్ర ప్రశాంతిరక్షణబాధ్యతే అతనిపైవుంటుంది. ఇంతేగాక, ఏ రాష్ట్రంలో శాంతిభద్రతలకు ముప్పు ఏర్పడినప్పటికీ, సివిల్ ఉద్యోగుల సహాయార్థం తమ సేనలను పంపుకునే అధికారం కేంద్రప్రభుత్వానికి వున్నది.

నికల్సన్: గవర్నరు తన వ్యక్తిగత బాధ్యతపైనే ఈ పని చేస్తున్నాడా అన్నదే నాకు కావలసింది. లేక, కేంద్ర ప్రభుత్వ బాధ్యతను అనుసరించి ఈ సేనను ఉపయోగించడం జరుగుతున్నదా?

హెండర్సన్: సివిల్ అధికార్లు మిలిటరీ అధికార్లను కోరినందువల్లనే ఈ సేనలను ఉపయోగించడముతున్నది. 93 వ సెక్షను కింద గవర్నరు పరిపాలనాధికారాన్ని తనవశం చేసుకొనకముందు ఇందుకు బాధ్యత మంత్రివర్గానిదే అయివుండేది. మంత్రివర్గం లేనందువల్ల ఇప్పుడు బాధ్యత గవర్నరుపైనే వున్నది.

మేజర్ వ్యాట్ (కార్మిక): 93 వ సెక్షను అమలులోకి వచ్చేవరకూ శాంతి భద్రతల రక్షణబాధ్యత దానికి సంబంధించిన మంత్రిదికాదా? అయినప్పుడు నికల్సన్ ప్రశ్న అసందర్భంగా లేదా?

నికల్సన్: 93 వ సెక్షను అమలులో వున్నా లేకపోయినా, గవర్నరుకు వ్యక్తిగతంగా విశేషాధికారాలు వున్నమాట నిజమే కదా? ఈ విశేషాధికారాల పురస్కరించుకునే సేనలను ప్రయోగించిరా, లేక ఏఇతర అధికారం ప్రకారమైనా పిలిపించిరా అనే నా ప్రశ్న.

హెండర్సన్: ఏపరిస్థితులలో సేనలను ప్రయోగించారో తెలుసుకోవలె నన్నదే సభ్యుడి ఉద్దేశమైతే, దీనికి యథోచితమైన ప్రశ్నను వేయడం అవసరం.

బ్రిగాడీర్‌లో వేసిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ హెండర్సన్, ఇలా బదులు చెప్పాడు: 23 వ బ్రిటిష్ బ్రిగేడ్ గ్రూప్, ఇన్నిస్‌కిల్లింగ్ డ్రాగూన్స్ అనే బ్రిటిష్ పటాలాలను మాత్రమే ఉపయోగించినట్లు, ఇవి పంజాబులోవుండే సేనలే అయినట్లు ఇతరప్రాంతంనుంచి బ్రిటిషుసేనలనుపిలిపించినట్లు తెలియజేశాడు.

ఈ సంఘటనలలో బ్రిటిష్ సైనికులకు అపాయాలేవీ సంభవించలేదనీ, ఒక భారతీయ ఆఫీసరు, ఇద్దరు సైనికులుమాత్రం గాయపడ్డారనీ హెండర్సన్ అన్నాడు.

గాడ్‌ఫ్రే నికల్సన్: పంజాబు అల్లరులను గురించిన తాజా వార్తలేమిటి? హిందువులు, ముస్లిములు, సిక్కులు ఎంత మందికి అపాయాలు సంభవించినవి?

హెండర్సన్: మార్చి 4-వ తేదీన లాహోరులో తీవ్రమైన మతకల్లోలం ప్రారంభమైంది. ఆతర్వాత కొన్నిరోజుల లోనూ ఈ అల్లరులు అమృతసర్, రావల్పిండి మొదలైన పట్టణాలకు పాకిపోయినవి. ప్రమాదాల సంఖ్య విస్తారంగానే వున్నదనీ, ఆస్తినష్టంకూడా ఎక్కువగానే సంభవించిందనీ చెప్పడానికి విచారపడుతున్నాను.

మొత్తంమీద ఇప్పుడు పరిస్థితి అదుపులోకి వచ్చిందనే చెప్పవచ్చు. కాని దురదృష్టవశాత్తూ అల్లరులు పట్టణాలనుంచి పల్లెలకు పాకిపోయినవి. ఉత్తరదేశపు, పశ్చిమాన వున్న ముస్లిం మెజార్టీ మండలాలకూ పాకిపోయినవి. అక్కడి పరిస్థితి నేటికీ ప్రమాదంగానే వున్నది.

పరిస్థితిని సద్దుబాటు చేయడానికి చేయగలిగిన పనులన్నీ చేస్తున్నారు. ఐనా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలోనూ పరిస్థితి విషమంగానే వున్నదని ఒప్పుకొనక తప్పదు. చచ్చినవారి సంఖ్య, గాయపడిన వారి సంఖ్య అసంపూర్తిగా మాత్రమే తెలిసింది.

రాష్ట్రంలో ప్లేగు

మదరాసు, మార్చి 18: ఉత్తర ఆర్కాటు జిల్లాయందు పలుగ్రామాలందు ప్లేగువచ్చినందున, నివారణకు తగుచర్య తీసుకొనబడెను. అదనంగా ఉద్యోగులు నియమింపబడిరి. కొన్ని నుడికలు కాల్చివేయబడెను. 1,33,530 మందికి టీకాలు వేసిరి. ఆరోగ్యశాఖ డైరక్టరుగారు రెండు సారులు వెళ్ళి తనిఖీచేసిరి. అని అన్వరు సాహేబుగారి ప్రశ్నకు ఆరోగ్యశాఖా మంత్రి రుక్మిణమ్మగారు నేడు అసెంబ్లీలో బదులుచెప్పిరి. నుడికలుపోయినవారికి అస్వస్థతయినచో జిల్లాకలక్టరు నష్టపరిహారమిచ్చుటకు అధికారంకలదని ఆమె ఉపప్రశ్నలకు బదులుచెప్పెను. ఇతరజిల్లాలకు వ్యాపించకుండా గూడ తగుచర్య తీసుకొంటున్నామనిరి.

భారతదేశానికి బ్రిటన్ ఇవ్వతలి స్టెర్లింగ్ బాకీ తగ్గింపు

వీలుపడదని బ్రిటిష్ప్రభుత్వానికి తెలియచేయాలని స్టేట్‌కౌన్సిల్ తీర్మానం

న్యూఢిల్లీ, మార్చి 17: భారతదేశమున కివ్వదలేన స్టెర్లింగ్ బాకీని తగ్గింపవలసిందని కోరుచు బ్రిటిషు ప్రభుత్వ మిప్పటి వరకు ఎలాంటి ప్రతిపాదన చేసియుండలేదని, ఇకముం దట్టి ప్రతిపాదనను చేయవచ్చునని భావించుటకాట్టి దాఖలాలు కన్పించుటలేదని ఆర్థికశాఖా కార్యదర్శి సిరిల్ జోన్సు నేడు కౌన్సిల్ ఆఫ్ స్టేట్‌లో ప్రకటించెను.

స్టెర్లింగ్ బాకీని తగ్గించుటను గురించి బ్రిటిష్ప్రభుత్వముచేయు ఎలాంటి ప్రతిపాదనమును భారతప్రభుత్వం సహింపదని బ్రిటిష్ ప్రభుత్వమునకు తెలుపవలసిందని కోరుచు రాధాబాయ్ సుబ్బరాయన్‌గారు కొక తీర్మానమును ప్రతిపాదించిరి.

సయ్యద్ మహమ్మద్ పాదుషాగారి తీర్మానమున కొక సవరణను ప్రతిపాదించిరి. అది పేరుకు సవరణేగాని, నిజానికి అది ప్రత్యామ్నాయ తీర్మానమే. స్టెర్లింగ్ నిలవల విషయమున ఆర్థిక సభ్యుడు తన బడ్జెట్ ప్రసంగమున కొన్ని విషయములను తెలిపెననీ, బ్రిటిష్ప్రభుత్వముతో రాయబారములు సాగించు సందర్భమున ఆవిషయమును గుర్తులో ఉంచుకొనవలెననీ పాదుషాగారి తీర్మానము కోరినది.

చర్చలో జి. యస్. మోతీలాల్‌గారు సుల్ పుట్ సింగ్, యస్. కె. దాస్, యం. తిరుమలరావుగార్లు పాల్గొన్నారు.

ప్రతిపాద నాంశములలోనూ, సవరణాంశములలోనూ ప్రభుత్వమున కెలాంటి పేచీలేదని, ప్రభుత్వమువాటిని ఆమోదించినదనీ సిరిల్ జోన్సుగారు చెప్పారు. బ్రిటన్ భారతదేశముల ఆర్థికబంధమును సరిచేసి, తనశక్తికి తగినట్టు భారతదేశం తన రక్షణభర్చులను భరించిందనీ, కనుక స్టెర్లింగు బాకీలను తగ్గించుట కూడదని భారతప్రభుత్వం పదేపదే విస్పష్టముగ ప్రకటించినదనీ, ఇది ఇప్పటి ప్రభుత్వాభిప్రాయమేగాక, వెనుకటి ప్రభుత్వాభిప్రాయం అనీ సిరిల్ జోన్సుగారు ప్రకటించారు. బ్రిటన్, భారతదేశముల ఆర్థిక బంధంబడికి సవరణకూడదని మాజీ ఆర్థిక సభ్యుడు సర్ జెర్మీ రెయిస్మన్‌గారు తమ 1943-44 బడ్జెటు ప్రసంగమున విస్పష్టంచేసిరని జోన్సుగారు తెలిపిరి. కాని ఈ అభిప్రాయములను బ్రిటిషు ప్రభుత్వమునకు తెలుపవలసిందను ప్రతిపాదనా సూచనను ప్రభుత్వం అంగీకరింప జాలదని ఆర్థికకార్యదర్శి సూచించెను.

"బ్రిటిషు ప్రభుత్వమునకు భారత ప్రభుత్వాభిప్రాయములు తెలుసును. బాకీ తగ్గించాలని వారితరవకు కోరియుండలేదు. భారతదేశమున కంపవలసిన బిల్లు ఒకటి ఉందని బ్రిటిషు ఖజానాశాఖా మంత్రి చెప్పిఉండలేదు. ఎదురు కోర్కె కోరడానికి తమకు హక్కు ఉన్నదని మాత్రమే ఆయన ఒకప్పుడు ప్రకటించియుండెను. హక్కు అనేది ఉంటుం ఒక ఎస్తు. ఆ హక్కును ఉపయోగించు కోవడం ఇంకొక ఎస్తు. ఈ రెంటికీ చాలా వ్యత్యాసంఉంది. భారత ప్రభుత్వం కేవలం తమ వాదబలం, కేసుబలంమీద ఆధారపడక ఇలాంటి సూచనలు చేయడంవల్ల కేసును పాడుచేసుకున్న వారవుతారు.

"త్వరలోనే ఈ స్టెర్లింగ్ బాకీ పరిష్కారం విషయమై రాయబారాలు ప్రారంభం కానున్నవి. అయినా ఆర్థిక సభ్యుని ప్రసంగం సందేహాలకు తావివ్వలేదు. బ్రిటిషు ప్రభుత్వాని కీవిషయాలు అన్నీ తెలుసును. ఈకారణంగా నేను అసలు తీర్మానమును ప్రతిఘటిస్తూ సవరణను అంగీకరిస్తున్నాను" అని ఆర్థికశాఖా కార్యదర్శి స్పష్టం చేసెను.

రాధాబాయ్ సుబ్బరాయన్‌గారు తమ తీర్మానమును ప్రతిపాదించుచు సభవారి తీర్మానమును ఆమోదించుటవల్ల ముందు స్టెర్లింగ్ నిలవల పరిష్కారానికి ప్రభుత్వం రాయబారాలు జరుపవలసియున్నప్పుడు వారికేసుకు అదనముగ బలము చేకూరునని తెలిపిరి. స్టెర్లింగ్ బాకీని తగ్గించవలెనని బ్రిటిషుప్రజలు బా

టిన్నుల్లోగాని ప్యాకెట్లలోగాని
ఎప్పుడూ తాజాగా వుండును



ఎలా సిగరెట్లు
ప్యాకెట్టు 2½ అణాలు
టిన్ను 12½ అణాలు

భారతదేశమున యిటువంటి కంపెనీలలో
యిది బ్రహ్మాండమైన జాతీయ సంస్థ.

IODISAL అయోడిసాల్
(రక్తశుద్ధి ఔషధం)

రక్తశుద్ధిచేస్తుంది. విరేచన సాధనగా పనిచేసి, నరాలను సక్రమస్థితిలో వుంచుతుంది. గనేరియా, కీళ్లవాతం, తుంటినొప్పి, తామర, కురుపులు, చీడుము మున్నగువాటిమూలంగా కలుగు చర్మవ్యాధులను నివారిస్తుంది.

వెల సీసా ఒకటికి రు. 2/-

ఎల్లచోట్ల అభిస్తుంది

ఉత్పత్తివారు

THE SOUTH INDIAN MFG., CO., MADURA

ఏజంట్లు: రాజా డ్రగ్ స్టోర్సు, నైనియప్పనాయుకివీధి, మద్రాసు. 3.
సీతారామ జనరల్ స్టోర్సు, తెనాలి.
గిరిజా మెడికల్ స్టోర్సు, బెంగుళూరు సిటి.

"నీవు భావికాలంలో ధనవంతుడు కాగలవు"

యి[illegible] ఎందుకుగా[illegible] నీవు చదువడ[illegible] [illegible] లగనంత
[illegible]ద్దిమొత్తము దాచండి. బొట్లు బొట్లుగా కూడితే సముద్రమగును.
[illegible]ది మీకునూ తప్పు కాదు. మీ ఆర్థికలకు గూడ లాభకరమే
ఇంతే ఎందుకు! దేశమునూడ భాగ్యవంతమగును. ఆదాచేయుట దేశాభి
మాన పూరితమైన దేశసేవ.

కొద్ది మొత్తము కూడబెట్టు విధానము :
1. ధరలను తన్నంలో వుంచటానికి
2. ద్రవ్యోల్బణం అరికట్టటానికి
3. ఆపదసమయంలో అక్కరకు అందించటానికి మీకు తోడ్పడును.

ధనసంచయం భద్రతను
బలమును ఒసగూర్చును

నేషనల్ సేవింగ్సు సర్టిఫికేట్లు కొనండి

FAS-314

తపాలాఫీసులలోగాని, గవర్నమెంటువారిచే నియమించబడిన అధికారం నియుక్తులగు ఏజెంట్లవద్దగాని, సేవింగ్స్ బ్యాంకులలోగాని వీటిని సంపాదించవచ్చును.

P.N.S.O. MADRAS : N. S,24

ప్రకాశం నాయకత్వంలో విశ్వాసప్రకటన

గాంధిజీ, కృపలానీలకు టెలిగ్రాములు

గుంటూరు, మార్చి 15: ప్రకాశంపంతులుగారి నాయకత్వంలో పరిపూర్ణ విశ్వాసం వెల్లడిస్తు స్థానిక ప్రజాసంఘాల వారు గాంధిజీ, కృపలానీలకు చాలా టెలిగ్రాములు పంపారు.

ప్రకాశంగారి మంత్రివర్గం లేనిచో అసెంబ్లీని రద్దుచేయవలసినదని గవర్నరును కోరుతూకూడా టెలిగ్రాము లిచ్చారు. స్వ. వి.

నమ్మకద్రోహనేరం

గుమాస్తాపై కేసు సెషన్సుకు పంపబడుట

కర్నూలు, మార్చి 15: స్థానిక కోఆపరేటివ్ డిప్యూటీ రిజిస్ట్రారు ఆఫీసులో ఎక్సిక్యూటివ్ గుమాస్తా అయిన ఎ. మధుసూదనశర్మపై ఇం. పీ. కో. 409, 467, 471, 477 (ఎ) సెక్షన్ల ప్రకారం నేరారోపణచేస్తూ అడిషనల్ ఫస్టుక్లాసు మేజస్ట్రేటువద్ద కేసులు పెట్టబడినాయి. నిన్నను వీటివిచారణ జరిగింది. ఈ కేసులను సెషన్సుకు పంపబడుయింది.

ముగ్గురు డిప్యూటీ రిజిస్ట్రార్ల హయాములోగా ముద్దాయి, చెక్కులువ్రాయడంలో 17-5-0 కు వ్రాసిన చెక్కును 217-5-0 గానూ, 8-3-4 కు వ్రాసిన చెక్కును 208-3-4 గానూ, 9-6-0 కు వ్రాసిన చెక్కును 359-6-0 గానూ మార్చి బాంకునుంచి డబ్బు తెప్పించి మొదట వ్రాసిన ప్రకారం సొమ్ము ఆఫీసుకు జమకట్టి మిగతాది స్వంతానికి వాడుకొన్నట్లు విచారణలో తెలుపబడెను.

మేజస్ట్రేటుగారు కేసులను సెషన్సుకు పంపుతూ, చెక్కులను మంజూరు చేసిన అధికారులు తగు జాగ్రత్త తీసుకొనకపోవుటచే ముద్దాయి ఇటువంటినేరము చేయకలిగెనని అభిప్రాయపడ్డారు. స్వ. వి.

స్థానికసంస్థల ఉద్యోగులు

బోనసు, తాత్కాలిక సహాయం ఇవ్వరాదని ప్రభుత్వం సూచన

కర్నూలు, మార్చి 15: స్థానిక సంస్థల ఉద్యోగులకు బోనసు, తాత్కాలిక సహాయం ఇవ్వరాదని ప్రభుత్వంవారు ఈపూరి మునిసిపాలిటీవారికి తెలియచేశారు. కొత్తస్కేళ్ళు అమలు జరుపుటా, లేక బోనసు ఇచ్చుటా అను విషయమై ప్రభుత్వం ఒక నిశ్చయానికి వచ్చేవరకూ, మునిసిపాలిటీల వారు తమ స్వంతధనమునుకూడా ఇందుకు వెచ్చించరాదని ప్రభుత్వంవారు తెలిపారు. (స్వ. వి.)

అమెరికా మోషన్ పిక్చర్స్ అకాడమీ అవార్డులు

న్యూయార్కు, మార్చి 15: అమెరికా మోషన్ పిక్చర్స్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ అకాడమీవారు, 1946 లో ప్రపంచం మొత్తంమీద జరిగిన ఫీల్ము నిర్మాణం విషయంలో ఈ దిగువ రీతిగా అవార్డులు ఇచ్చారు.

ఉత్తమమైన స్క్రీన్ప్లే కలది. మూరీల్ అండ్ సిడ్నీ బాక్సువారు తీసిన 'సెలెంట్ ఫీలో' అనే ఫీలిము.

ఉత్తమమైన స్పెషల్ ఎఫెక్ట్సు కలది- నోయెల్ కోవార్డు 'బ్లయిత్ స్పిరిట్' అనే ఫీలిం.

ఉత్తమమైన దర్శకత్వం 'బెస్ట్ ఇయ్యర్స్ ఆఫ్ అవర్ లైవ్స్' అనే ఫీలిం డైరెక్టుచేసిన విలియం వైలర్.

ఉత్తమ ఫీలిం 'బెస్ట్ ఇయ్యర్స్ ఆఫ్ అవర్ లైవ్స్'

ఉత్తమనటన - మగవారిలో ఫ్రెడరిక్ మార్చి (ఉత్తమ ఫీలింలోనే) ఆడవారిలో ఒలీవియాడి హావిల్లాంగ్ ('టు ఈచ్ హిజ్ ఓన్' అనేఫీలింలో).

తోడనటించిన వారిలో ఉత్తమ నటన మగవానిలో హాంగ్లు రసెల్ (ఉత్తమ ఫీలింలోనే) ఆడవారిలో ఆన్ బాక్స్టర్ ('రాజర్స్ ఎజ్జి' అనే ఫీలింలో)

పాతిక సంవత్సరాలనుంచి ప్రొడ్యూసరుగా ఫీలిం పరిశ్రమను సేవచేసినందుకు ఎన్నెస్టులు బిమ్కు ప్రత్యేక బహుమతి ఇచ్చారు.

ప్రాజెక్టు ప్రతికూలురు

ఉడుపూరు, గోరాకు డుడాము ప్రాజెక్టులకు ప్రతికూలంగా నున్నవారికి, ప్రాజెక్టులవల్ల కలిగే మేలు బోధపరుచుటకై, ఒరిస్సా ప్రభుత్వంవారు కొందరు రయితులను దక్షిణాదిని మేటూరుడాం, రామపాదసాగరు ప్రాజెక్టు, మైసూరులో కృష్ణరాజసాగరడాము, తుంగభద్రపిరి. ఎస్. ఆర్. స్వామి (కటకం జర్నలిస్టు) బి. పండా (సంబల్పూరు జిల్లా ప్రచురణ శాఖాధికారి) గార్లు యీ పార్టీకి నాయకులుగా నున్నారు. శనివారం ఉదయం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ప్రచురణ శాఖ డైరక్టరుని చూచిరి.

భారతసమస్య

వరౌంట్‌బాటన్‌సత ప్రకటన

లండన్, మార్చి 16: ముందు ముందు అత్యంత క్లిష్టమైనవి మహాసాగరాల్లో, భారత ప్రజానీకానికి ఏదో విధంగా నేను సహాయపడగలనని ఆశిస్తున్నాను." అని మౌంటు బాటెన్ ప్రభువు సతీమణి రాయిటర్ విలేఖరితో సంభాషిస్తూ అన్నారు.

ఇండియాకు వైస్రాయిగా నా నియమింపబడినప్పటినుంచి యిక్కడ నున్న భారతీయులతోటి (పురుషులు స్త్రీలు) నేను పరిచయం కలుగజేసుకొంటున్నాను. యుద్ధకాలంలోకూడ ప్రాచ్య రంగంలో, వందలాది భారతీయులతో కలిసి నేను పనిచేశాను. వారు చాలా సహాయపడగల మనుష్యులుగా నేను గ్రహించాను.

నేను నా భార్య, వచ్చే గురువారం భారతదేశానికి బయలుదేరాలని సంకల్పించాం. భారతీయులతో నాకున్న పూర్వ పరిచయాన్ని పెంపొందించుకోవాలనే ఆశయం.

"నా భార్య భుజస్కంధములపై మోపబడిన కార్యభారాన్ని నేను తెలుసుకోగలిగాను. ఎవరైనా అలాంటి కార్యభారాన్ని జయప్రదంగా నిర్వహించగలిగినవారుంటే, నాపతిగూడా తనకృషిలో శుభప్రదుడౌతాడనే నా తలంపు.

"భారత మహిళల స్థితిని బాగుపర్చడానికి, స్వపరిపాలనా ప్రతిపత్తి స్వీకరణకు వారిని సిద్ధంజేయడానికి నా శక్తివంచనలేకుండా కృషిచేస్తాను. పరిణామదశలో భారతదేశానికి నా యోపినంత సహాయాన్ని చేయడానికి నాకు మంచి అవకాశం లభించింది.

వైస్రాయి అధికారాలకు విధులకు భేదము

డెయిలీ టెలిగ్రాఫు పత్రికకు సైమన్ ప్రభువు లేఖ

లండన్, మార్చి 17 : మాజీలార్డు ఛాన్సెలరగు వైకౌంటు సైమన్, డెయిలీ టెలిగ్రాఫ్ పత్రికకు ఒకలేఖ వ్రాయుచు రాజప్రతినిధి అధికారములకును విధులకును గల భేదమును నొక్కిచెప్పుచున్నారు. ఈ లేఖలో ఆయన గత గురువారము ప్రభువులసభలో అడిగిన ప్రశ్నలకు భారత కార్యదర్శియిచ్చిన సమాధానము లను విమర్శించుచున్నాడు.

సైమన్ కమిషను అని ప్రసిద్ధిగాంచిన విచారణసంఘాధ్యక్షుడుగానుండిన సైమన్, ప్రభువు యిట్లు వ్రాయుచున్నారు. 'బ్రిటిష్ పార్లమెంటు గావించిన శాసనముద్వారా భారత రాజప్రతినిధికి వ్యక్తిగతములగు కొన్ని అధికారము లాపాదింపబడుటమాత్రమేగాక, కొన్ని విధులుగూడ ఆయనపై మోపబడియున్నది. ఉదాహరణకు, ఆయన, సైనారిటీల రక్షణ విషయమునను, ఐ. సి. ఎస్, ఐ. పి. ఎస్. ఉద్యోగశాఖల విషయమునను గవర్నర్లకు గల ప్రత్యేక బాధ్యతపై కంట్రోలు అధికారము కలిగియున్నాడు. తన కార్యవర్గసభ్యులు భిన్నాభిప్రాయులైనను సరే ఆయన ఈ విధి నిర్వర్తింపవలసియున్నది. రాజప్రతినిధికి గల ఈ విధులను తొలగించు ఆచారము లేర్పడునని, ఈ ఆచారముల మూలమున ఆయన ఇండియా ప్రభుత్వమునకు కేవలము అలంకారప్రాయుడగు అధిపతియగునని, తాత్కాలిక ప్రభుత్వ నిర్ణయములు నిత్యవ్యవహారాలలో ఆతని పునర్విచారణకు లోనగావని లార్డు పెథిక్ లారెన్సు తలచినట్లు కనిపించుచున్నది.

అధికారములను చలాయించుటలో మార్పులు కలిగించు ఆచారమునకును, శాసనపూర్వకముగా ఆతనిపై మోపబడిన విధులను తొలగించు ఆచారమునకు భేదమెంతేని కలదు. ఆయన యిచ్చిన సమాధానములను బట్టిచూడ ఈ సమయమున ఆయన ఈభేదమును సంపూర్ణముగా గ్రహించెనా అను సందియము కలుగుచున్నది. ఈభేదము చాలా ముఖ్యమైనది. నూతన రాజప్రతినిధిని ఆతనిపై మోపబడిన బాధ్యతలేవో స్పష్టంగా నిర్వచింపకుండా భారతదేశము పంపుట శోచనీయముగా నుండును. ఇండియా ప్రభుత్వ నిట్టమునుసరించి రాజప్రతినిధి నిర్వర్తింపవలసిన వ్యక్తిగత బాధ్యతలు కలవు. భారతదేశము నందలి యోపతకమువారితోనైనను చేసికొను ఒడంబడికలద్వారా ఈ విధులను తొలగింప వీలులేదు."

డిప్యూటీ తాసిల్దార్ సస్పెన్షన్

పొన్నూరు, మార్చి 18: ఈ పూరి డిప్యూటీ తాసిల్దారు సి. జగన్మోహనరావుగారి విషయంలో సి. ఐ. డి. వారు జరిపిన రహస్యవిచారణ ఫలితంగా, జగన్మోహనరావుగారిని సస్పెండుచేస్తూ ఉత్తరువులు జారీఅయినట్లు విశ్వసనీయవర్గాల ద్వారా తెలిసింది. ఇక వీరిమీద చార్జిషీటు చేయబడనున్నవి. (జగన్మోహనరావుగారిపై లంచగొండితనం ఆరోపించబడినట్లు 8 వ తేదీ పత్రికలో ప్రచురితమైనది.)

ఈ రైల్వే బ్రాంచి సిస్టంమీద
తెలుగు

తెలుగు

ఈ రైల్వే బ్రాంచ్ లైను సిస్టంమీద
రాజమండ్రి వార్తు సబ్ డివిజన్ - గోదావరి డిస్ట్రిక్టు (రాజమండ్రినుండి తాడేపల్లిగూడెమువరకు - రాజమండ్రి-మచిలీపట్టణము, కుడివాడ - భీమవరము, నిడదవోలు-నరసాపురము బ్రాంచీలు సహా) మెయింటెనెన్సు కాంట్రాక్టుపని మద్రాసులోని ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే చీఫ్ యింజనీరుగారిచే 1947 ఏప్రిలు 23 వ తేదీ బుధవారము మధ్యాహ్నము 12 గంటలవరకు సీలుచేయబడిన టెండరులు తీసికొనబడును.

సెట్టు 1 కి రూ 10 చెల్లించి దరఖాస్తు చేసినచో, టెండరుఫారములు - యితర డాక్యుమెంట్లు యివ్వబడును.
టెండరు 1 కిరూ 500 చొప్పున ముందుగా ధరావతు పైకము చెల్లించవలెను.

ప్రెసిడెంటు అమ్లా
హేర్ ఆయిల్స్
ఉపయోగించుడు:
అది కేశములను అభివృద్ధి చేయుట గాక; మెదడు కండ్లు టిటికి చల్లదనమును యివ్వగలదు.
రతోడ్ ట్రేడింగ్ కంపెనీ,
మాన్యుఫాక్చరింగ్ పెర్ఫ్యూమర్సు:
21: తులసింగం వీధి, పాతరుపేట - చెన్నపురి.

కుష్ఠు బొల్లి
ముఖరోగాదులకు మావద్ద గ్యారంటీ చికిత్సపొందుడు
వివరములకు: యస్. సుబ్బారెడ్డి అండ్ కో., గోపాలపురం, తూర్పుగోదావరి (Via)తణుకు. M. S. M.

బ్రిటిష్ ఇండియా స్టీమ్ నేవిగేషన్ కంపెనీ
లిమిటెడ్

ఎస్. ఎస్. "బాంద్రా" సుమారు, ది 29-వ మార్చి తేదీలో విశాఖపట్టణమునుండి రంగూనుకు బయలుదేరును. మొదటి రెండు తరగతులకు సీట్లుగలవు. డెక్కు ప్యాసింజర్ల సీట్లు పూర్తిగా బుక్కుచేయబడినవి. బయలుదేరు ప్రయాణీకులు పోర్టుసేవన్ సర్టిఫికెట్లు, యిమ్యూనైజేషన్ సర్టిఫికెట్లు పొందియుండవలయును. అట్టివారు సీట్లు ముందుగా రిజర్వుచేయించుటకు దరఖాస్తు పెట్టవలెను. బర్మా యిమ్యూనైజేషన్ క్యాంపు, మల్కాపురం వద్దనున్న, విశాఖపట్టణపు ప్రొటెక్టరు ఆఫ్ ఎమిగ్రెంట్సువారి అనుమతి పొందు నిమిత్తం సదరు కాగితములతో వారి ఎదుట హాజరగుటకు, ముందుగా మూడు రోజులు విశాఖపట్టణము రావలెను. సదరు ఆఫీసరుగారి అనుమతి పొందుట అవశ్యము.

ది కోరమాండల్ కంపెనీ లిమిటెడ్.,
ఏజెంట్సు, బి. బి. ఎస్. ఎస్. కంపెనీ లిమిటెడ్, విశాఖపట్టణం.

Phone : 5078. మేము తయారుచేయుచున్నము. Tele : STRAINERS

ఆయిల్ యెక్సుపెల్లర్లు



పోలక్ స్టాండర్డు, ఆకాడర్సక్ టైపులు
నాణ్యమైనవి. ఖరీదులోచౌక. మరియు అన్ని రకాల యెక్సుపెల్లర్లకు విడిభాగములు గూడ దొరకును
ఉచితపు క్యాటలాగుకు వ్రాయుడు.
THE PUNJAB OIL EXPELLER Co.
Brandreth Road, Lahore. 1(2-46)



A Battery set for your Country House!

మీ యింటి నొక బ్యాటరీ సెట్టు

ఈ EKCO బ్యాటరీ మాడల్ ఎంచుకొనుడి. అది 4 వాల్వు, 6 వోల్టుల సెట్టు. విద్యుచ్ఛక్తి లేనిచోట్ల తగినది. ప్రపంచ మంతటినుండి శబ్దముల స్వీకరించును. తక్కువ పవర్ కర్చు, చూడ ముచ్చటైన పెట్టె.

బ్రిటన్‌లో పారిశ్రామిక క్లిష్టపరిస్థితులవల్ల, ఎక్కో రేడియోల సప్లయి కొద్దిగా మాత్రమే అగుచున్నవి. మీరు కోరిన సెట్టు సంపాదించవలాలకపోయినచో కొద్దికాల మాగుడు. వెంటనేవచ్చును.

మీ పట్టణములోని అందరు మంచి రేడియో అమ్మకముదారుల వద్ద లభించును. లేదా మాకు వ్రాయుడు.

ఫజల్ భాయ్ లిమిటెడ్,
బొంబాయి, కలకత్తా, మద్రాసు, లాహోరు, న్యూఢిల్లీ, కరాచీ

B.V.-43
Rs. 560/-

BAA

విదువేల సంవత్సరాలప్పటివి

భారతదేశంలో మారు అడకటం

ప్రత్తి నూలువడకటం గురించిన చరిత్ర ప్రాచీన హైందవ చరిత్రలో...అంటే జీవితంలో సౌందర్య ప్రయోజనాలకై మానవుడి నిరంతరాన్వేషణ చరిత్రలో...ఒక భాగం.

ఇంతవరకు కనిపెట్టబడిన ప్రత్తి నూలు నమూనాలలో అతి పురాతనమైనది క్రీ. పూ. 3,000ల ఏళ్లనాటిది. ఇది మొహంజుదారో శిథిలాల్లో దొరికింది. మొహంజుదారో అంటే చనిపోయినవారి పట్టణమని అర్థం. ఈ పట్టణం సింధు లోయలో క్రీ. పూ. 3,000ల ఏళ్లనాడు పాడుపెట్టబడింది.

ఈ ప్రక్కనున్న చిత్రం ఆదినాళ్లో రాజ్యమేలిన ఒక రాజును చూపుతున్నది. అతి వైభవమైన నగషీ అల్లికగల ఇతడి ప్రత్తి ఉడుపు కనీసం 5,000ల సం॥ల పూర్వం వడికింది.



1886 వ సంవత్సరమున స్థాపించిన కాలో మిల్లులు భారత దేశంలో ఏ ఇతర బట్టల మిల్లుల కన్నాటూడా పెద్దవి. ఇవి జాబితి మిల్లులలో చేరిన దినములను 1,75,000 ల గజాల వస్త్రం పట్టుచు గుడ్డలు తయారుచేస్తవి. నేడు బట్టల కొరతను ఎదుర్కొనేందుకు దేశంలో జరుగుచున్న యత్నాలన్నిటికీ ఈ మిల్లులు తమ సదుపాయాలన్నీ వినియోగించి అపూర్వంగా పోషించుచున్నవి.

చీరెలు - ధోవతులు
మిల్లులు - అచ్చపట్టు గుడ్డలు
పోలుతెర గుడ్డలు
అల్లికదారములు - అలంకరణపు గుడ్డలు

కాలికో మిల్లులు

జాతి అభివృద్ధికై నేతపని పెంపొందిస్తున్నవి

C.A1

మోహనదాస్ గి ఎండ్సు కరంచంద్ ప్రేమచంద్ లిమిటెడ్, పోస్టుబాక్సు 28, అహ్మదాబాద్

వైద్యంచేస్తే రొమ్ముపడిశం ప్లూరసీ, న్యుమోనియాలోకి దింపుతుంది. జాగ్రత! విషనివారక ఆఘ్రాణ గుళికలైన పెప్సును తీసుకోండి. పెప్సు నోటిలో కరిగి నప్పుడు, దానిలోని బౌషధసారం శ్వాసద్వారా ఊపిరితిత్తులలోనికి పోయి అనుటంక్రిములను సంహరించును. దగ్గు, పడిశము, గొంతునొప్పి, యిన్ఫ్లూయంజా, రొమ్ముపడిశము తదితర సుంకెవ్యాధులకు పెప్సు సిద్ధౌషధము.

పెప్సు తీసికొనుము.

PEPS

విషనివారక ఆఘ్రాణ గుళికలు

ఎల్లప్పుడు దగ్గర నుంచుకొనుము.

ముందు వర్తకు లందరివద్ద నొకటకు.

ఆంధ్ర రహట్

60 అడుగుల లోతువరకు బావులలో నుంచి నీరు తోడును.



అలిష్టమైన పని సులువు! పొదుపు తన్నిక!

చక్కనిపనితనము! ఖర్చులేని నడక!! పరపడమైన ధర!!!

జరీబు వ్యవసాయదారులకు నారింజతోటలకును, పసుపుతోటలకును, పొగాకుతోటలకును దుంతలోను బావులోనుంచి మైనను సులభముగా నీరుతోడుటకు 'ఆంధ్ర రహట్' మాత్రమే చాలా అనుకూలమైన మిషన్ అయియున్నది. అనాయాసముగాను, నిరపాయముగాను రెండెడ్లుగాని, దున్నపోతులదాగాని పని చేయుటవల్ల మూడు మైదం నీరు సులభముగా తోడవచ్చును. రహట్‌ను పసుపుతుడు ప్రతిబోలు కిరణ నాయిక యాంత్రికేటింగు ఆయిల్ మెదలగు ఇతరద్రవ్యాలు ఏమియున్నకావు. పామానులు యావత్తు బలిష్టమైన ఫీలు యాంగ్లర్సులతోను, పాస్టింగులతోను తయారుచేయబడినవి. కాబట్టిరోపేరుతుచ్చుటాలవనవరము. ఆంధ్ర రహట్ 4 సైజులలో తయారుచేయబడును. 1½, 2, 3, 4 గాలముల తొట్టెలు. దాని లోతుమట్టి యియ్యబడును. నాలుగుబళ్లద యెద్దులతో తోడు నాలుగుమోటాల నీళ్ల రెండు యెడ్లతోనే వచ్చును. మా నగ పాత్ర రత్నము.

డైమెండు మెషీనరీ సామ్యుఫాక్చరింగు వర్క్సు, బెజవాడ.

ఏజంట్లు: ఆంధ్ర ఇంజనీరింగు కంపెనీ, ఇంజనీర్సు, బెజవాడ.

వి. సుబ్బరాజు, మేనేజరు, వై. ఎం. జి. నన్సు, పార్కు రోడు, బెజవాడ.

డిస్పోజల్సు

వైబ్రేటర్సు కాంక్రీట్ బ్రేకర్సు వగైరా.

మద్రాసు, ఆవడిలోని నావల్ స్టోర్సు డిపోవద్ద నున్న యీ క్రింది స్టోరులను కొని, తీసికొనిపోవుటకు సీలువేయబడిన టెండరులు కోరబడుచున్నవి.

స్టోరులు.		మొత్తము.
వైబ్రేటర్సు	... ...	4
కాంక్రీట్ బ్రేకర్సు	... ...	1
కాంక్రీట్ బ్రేకర్సు స్పేర్ విడిభాగాలు	...	1
డిటో	స్ట్రిగరు	1
డిటో	ఆన్విల్	1
డిటో	కనెక్టర్సు... ...	6
డిటో	రబ్బరు కింగ్సు ...	5
కాంక్రీట్ వైబ్రేటర్సు	... ...	3
వైబ్రేటర్ బటన్సు	... ...	12
బటన్సుకు పాంక్సు	... ...	12

టెండరుపైన వ్రాయవలసినది టెండరు నెం. DRC/C1/199 GR (1)

చేరవలసిన ఆఖరు తేదీ:-1947 మార్చి 31-వ తేది సాయంత్రము 4 గంటలు.

అంగీకారమునకు ఆఖరులు తెరువబడియుండెడు చివరితేదీ:-1947 ఏప్రిలు 30 వ తేది

ధరావతు పైకము: టెండరు చేయబడిన మొత్తపు సొమ్ములో 20% ఇంపీరియల్ బ్యాంకు లేక రిజర్వు బ్యాంకు లేక ప్రభుత్వ ఖజానాలో మద్రాసులోని డిప్యూటీ రీజియనల్ కమిషనర్ (డిస్పోజల్సు) పారిశేర డిపాజిటు చేసి, పదరు చలానా లేదా రసీదును టెండరుతో జతపరచి పంపవలయును.

Con. 117 ఫారములోని షరతుల ననుసరించి అమ్మకములు జరుగును. పదరు ఫారము, మద్రాసులోని డిప్యూటీ రీజియనల్ కమిషనరుగారి ఆఫీసులో చూడవచ్చును. Con. 117 ఫారములోని షరతులను, తాము ఒప్పుకొన్నట్లుగా టెండరుదారు విస్పష్టముగ టెండరు ఫారములో తెలుపవలెను.

రెండు టెండరుఫారములు గల పెట్టె 1-కి 5 రూపాయలవంతున (యీ సొమ్ము వాపసు చేయబడదు.) నగరుగా గాని మునిసిపాల్టీల ద్వారా గాని మద్రాసులోని డిప్యూటీ రీజియనల్ కమిషనర్ (డిస్పోజల్సు) యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగువారికి చెల్లించి ఖాళీ టెండరు ఫారములను బడియవచ్చును.

డిప్యూటీ రీజియనల్ కమిషనర్, (డిస్పోజల్సు) యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగు, ఎస్ప్లనేడు, మద్రాసువారి చిరునామాకు టెండరులు పంపబడవలెను. టెండరు పూర్తిగాని కొంతిభాగంగాని, వారి యిష్టానుసారము కేటాయించు నధికారము వారికలదు. అట్టి వారి నిర్ణయమే ఖాయమయినదిగా వుండును.

డెలివరీ సదరు స్థలముపద్దనే యివ్వబడును. ఆఖరుగ అంగీకరించబడిన 15 రోజులలోపుగ స్టోరులను తీసికొనివోవుట పూర్తికావలెను.

మద్రాసులోని డిప్యూటీ రీజియనల్ కమిషనర్ (డిస్పోజల్సు) గారికి చరఖాస్తు చేసి స్టోరులను సూచుగా తనిఖీ చేసుకొనుటకు అనుమతిపత్రములను పొందవచ్చును.

రీజియనల్ కమిషనర్ (డిస్పోజల్సు) సదరన్ సర్కిలు

యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగ్సు, ఎస్ప్లనేడ్, మద్రాసు.

పంజాబ్ ముస్లింలీగుకు జిన్నాగారి సలహా

శాంతిపద్రతల రక్షణలో రాష్ట్రలీగు సహకారం

బొంబై, మార్చి 16: పంజాబురాష్ట్ర ముస్లింలీగు రాష్ట్ర ప్రభుత్వంతో హృదయపూర్వక సహకారం జూపడం అవసరమని జిన్నాగారు సలహా ఇచ్చినట్లు రాష్ట్ర లీగు ప్రధాన కార్యదర్శి మియాన్, ముంతాజ్ దౌలతానాగారు ప్రకటిస్తున్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతల రక్షణకై లీగు సహకారం చూపవలెననీ, తమతో వున్న మైనార్టీ వర్గాల రక్షణను ముస్లిములు పవిత్ర ధర్మంగా భావించ వలెననీ కూడా జిన్నా హితవు చెప్పారట.

ముంతాజ్ దౌలతానాగారు బొంబాయి వచ్చి జిన్నాగారిని కలుసుకొని విషయంలో నేను తిరిగి లాహోరుకు ప్రయాణమై వెళ్లారు. పంజాబు లీగు తరఫున మాతరగా లీగు జిన్నా వద్దకు వచ్చారు.

సంయుక్తరాష్ట్రాల్లో వార్తలవిూద సెన్సార్షిప్

కాశీ, మార్చి 16: కాశీ మత సంక్షోభాలకు సంబంధించిన వార్తలను తమ పత్రికలలో ప్రచురించేముందు వాటిని సెన్సారుకు బాధ్యులుచేయవలసిందని, జిల్లా మాజిస్ట్రేటు 'ఆజ్' 'సన్మార్గ్' సంసార్, అమృత్ బజార్ పత్రిక, లీడర్, నేషనల్ హెరాల్డు, పత్రికల సంపాదకులకున్నూ, ముద్రాపకులకూ ప్రకాశకులకున్నూ ఇవాళ నోటీసులు జారీచేశాడు. ఈ ఉత్తర్వు 15 రోజులవరకూ అమలులో ఉంటుంది.

స్థానిక వార్తాపత్రికలు ఈ సెన్సార్షిప్ ఉద్దేశమువుయొక్క అభిప్రాయం తెలియజేసినవి. సంసార్, ఆజ్, సన్మార్గ్ ఈ మూడు రాష్ట్రభాషా పత్రికలున్నూ, మత కలహాలకు సంబంధించిన వార్తలను అసలే ప్రచురించకూడదనీ, అధికార ప్రకటనలను కూడా బహిష్కరించాలనీ నిశ్చయించినట్లువి.

పంజాబు అభాగ్యుల సహాయ నిధి

ఉదార ద్రవ్యసహాయానికై సర్దార్ పటేల్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి 16: సర్దార్ పటేలుగారు కాంగ్రెస్ మహాసభ కోశాధిపతి హోదాలో 'పంజాబు బాధితుల సహాయ నిధి' నొకదానిని స్థాపించుచు, దానికి భారత మహాజనులు ఉదారంగా, సకాలమున ద్రవ్యసహాయం చేయవలెనని విజ్ఞప్తి గావించుచున్నారు. ఇదివరకెన్నడు కనీవిని యెరుగనంత నష్టము, గృహదహనములు, హత్యలు, లూటీలు మున్నగునవి పంజాబులో జరిగెనని చెప్పుచు అనేకవేల మంది తమ సర్వస్వము గోల్పోయిరని, నిలువ నీడ లేని వారైరని చెప్పుచు వీరికి సహాయము చేయుటకు అత్యవసరముగా విస్తారధనము కావలసియున్నదనుచున్నారు. అందరు మానవ కారుణ్యభావమున, శక్తివంచనలేక ద్రవ్యసహాయము చేయవలెనని ద్రవ్యము పంపువారు వైస్రాయి న్యాయిధిల్లీ బౌరంగజేబ్ రోడ్డు బకటవసెంబరు చిరునామాకు ద్రవ్యము పంపవలెనని కోరుచున్నారు. ఎంతయిచ్చినను కృతజ్ఞతాపూర్వకముగా స్వీకరింపబడునని చెప్పుచున్నారు.

ఒకకోటి రూపాయలకు విజ్ఞప్తి

లాహోరు, మార్చి 16: పంజాబు హిందూ సిక్కు సహాయ సంఘముచాగు సంబాబు పతకలహములలో నష్టపడినవారి సహాయార్థము ఒకకోటి రూపాయలకై విజ్ఞప్తి గావించుచున్నారు. మాజీమంత్రి సర్దార్ స్వర్ణసింగుగారు ఈ సంఘాధ్యక్షులు. మాజీమంత్రి లాలా భీమసేనసాచార్ గారు కార్యదర్శి తమకు కావలసిన ధనము అపరిమితమైనను ఒకకోటి రూపాయలకు మాత్రమే తాము విజ్ఞప్తి గావించుచున్నారని ఈ ఆపత్ సమయమున యితరరాష్ట్రీయులవారు పంజాబు హిందూ సిక్కు ప్రజలకు ఉదారంగా ద్రవ్యసహాయము చేయవలెనని వారు కోరుచున్నారు. ఆ. ప్రె.

ప్రకటన

ఖడ్గపూరు (B. N. Rly)లో మా ఆంధ్ర దినపత్రిక, సచిత్ర వారపత్రిక, భారతి మాసపత్రికలను వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు 13-3-47 తేదీ నుండి శ్రీ యస్. ఆర్. నాయుడుగారిని మా న్యూస్ ఏజెంటుగా నియమించియున్నాము.

మేనేజరు.

నిజాం సంస్థాన ఆర్థికాభివృద్ధి

పారిశ్రామిక ప్రదర్శనంలో నవాబు ఉపన్యాసం

హైదరాబాద్ (దక్కన్), మార్చి 15: "ఒక దేశపు శాంతి సౌభాగ్యాలు ఆ దేశపు ఆర్థిక స్థితిగతులతో పెనవేసుకొని వుంటాయి. ఆర్థిక స్థితిగతులు బాగుపడడంలో పరిశ్రమలూ, వ్యవసాయం, విద్యాభివృద్ధి కెందుకు ఇమిడివుంటుంది. పెట్టుబడిదారులూ పాటుకజనం ఈ ఉభయుల హక్కులూ సురక్షితమైనట్లే పారిశ్రామికాభివృద్ధి జరుగుతుంది." అని నిజాం నవాబు సంస్థాన పారిశ్రామిక 9 వ ప్రదర్శనను ప్రారంభిస్తూ ఉపన్యసించాడు.

గోదావరి, తుంగభద్ర హైడ్రో ఎలెక్ట్రిక్ స్కీములను పేర్కొంటూ దూరదూర తర అభివృద్ధి స్కీములను ఆచరణలో పెట్టడంవల్ల వచ్చేదశాబ్దంలో సంస్థానం అన్ని విషయాలలోనూ అభివృద్ధిపథంలో వుంటుందని నవాబు అన్నాడు. సంస్థానంలో మిల్లు పరిశ్రమల అభివృద్ధికేకాక, చేతిపరిశ్రమల అభివృద్ధికికూడా చాలా మొత్తం మంజూరు చేయబడిన దన్నాడు.

'ప్రజలు సామరస్యంతో మెలగాలి'

హైదరాబాద్ (దక్కన్), మార్చి 17: 'ఏకపాలకుడు, ఏకప్రజ, ఏకరాజ్యం' ఇదే నిజాం సంస్థాన ప్రజాజీవితానికి పునాది, అని నిజాం ప్రభుత్వ మంత్రి నవాబు అలియావర్ జంగ్ బహదర్ శనివారంనాడు వరంగల్లో జరిగిన నిజాం సంస్థాన ప్రజారక్షణసంఘ వార్షికోత్సవాన్ని ప్రారంభిస్తూ ఉపన్యసించాడు.

దేశంలో శాంతి భద్రతలు కాపాడబడకపోతే మంచిప్రభుత్వం ఏదీ నిలవలేదనీ, కనుక శాంతి భద్రతల కాపాడడమే ప్రతి ప్రభుత్వానికీ ప్రధాన కర్తవ్యమనీ సంస్థానంలోని ప్రజలందరూ ఒకరితో ఒకరు సామరస్యంతో మెలగాలనీ అతడన్నాడు.

నిజాంస్టేట్ కాంగ్రెస్ ప్రథమ మహాసభ

మేనెల ఆఖరున హైదరాబాదులో

హైదరాబాద్ (దక్కన్), మార్చి 14: నిజాం సంస్థానంలో బాధ్యతాయుత స్వపరిపాలన నెలకొల్పాలనే లక్ష్యంతో ఎనిమిదేండ్ల క్రితం స్థాపితమైన సంస్థాన కాంగ్రెస్ సంస్థ ప్రథమ మహాసభ ఈ సంవత్సరం మేనెల ఆఖరున ఇక్కడ జరుగనున్నది. ఈ సంస్థ స్థాపితమవడంతోనే ప్రభుత్వం దీనిని నిషేధించింది. అందువలన ఇదే ప్రథమ మహాసభ.

ఈ మహాసభలో పాల్గొనుటకు పండిత జవాహర్లాల్ నెహ్రూ, మౌలానా అబుల్ కలాం ఆజాద్, దాశి భోగరాజు పట్టాభి సీతారామయ్య, ఆంధ్రకేసరి ప్రకాశం పంతులు, జయప్రకాశ్ నారాయణ, ఎన్. జి. రంగా, కార్మిక్ కేసరి షేక్ అబ్దుల్లా, మైసూరు సంస్థాన కాంగ్రెస్ అధ్యక్షులు నిజలింగప్ప, తిరువాన్కూరు సంస్థానకాంగ్రెసు అధ్యక్షులు తానూ పిళ్లై అరుణాచలేశ్వరిగార్లను ఆహ్వానిస్తున్నారు.

శాసనసభ ఉపఎన్నిక: లీగు అభ్యర్థి గెలుపు

బళ్లారి, మార్చి 17: బళ్లారి రూరల్ ముస్లిం నియోజకవర్గానుంచి శాసనసభకు ముస్లింలీగు అభ్యర్థి హాజీమహమ్మద్ ఇస్మాయిల్ ఎన్నికయినట్లు. పోలైన 6941 ఓట్లూ, పోలింగ్ నాటికున్న బళ్లారి మునిసిపల్ చైర్మన్, ఎస్. అబ్దుల్ రజాక్ సాహెబుకు 6552 ఓట్లూ వచ్చాయి. ఈ ఫలితాన్ని రిటర్నింగు ఆఫీసరైన కలెక్టరుగారు ప్రకటించారు. ఈ ఎన్నికలో విశేషమేమంటే ప్రత్యర్థులు ఉభయులకూ బలీయమైన స్థలాలలో ఎన్నడూ అసలు ఓటే చేయలేదు. ఖాళీ పెట్టెలు మిగిలాయి.

స్వ. వి.

'49 ఏండ్ల విద్యార్థి'

మచిలీపట్టి, మార్చి 17: ఈసంవత్సరం స్కూల్ ఫైనల్ పరీక్షకు ఈ పూట్లో 49 ఏండ్ల వ్యక్తి బకాయిన కూర్చున్నాడు.

స్వ. వి.

సైప్రెస్ సమస్య

నికోసియా, మార్చి 15: సైప్రెస్ సమస్యను గురించి గ్రీసు బ్రిటిష్ కలుపుకొన్న రాజ్యాల విదేశాంగమంత్రికి విజ్ఞప్తి పంపబోతున్నట్లు అధికార ప్రకటన తెలియజేస్తున్నది. సైప్రెస్, ప్రజలు తమను గ్రీసుతో కలపవలసిందని కోరుతున్నారు. బ్రిటిషు కలుపుకొన్న రాజ్యాల మంత్రిగారిద్దరు సమస్య కొంచెము సైప్రెసు ప్రతినిధులు సాయంకాలం వెళ్లిపోయారు. దాన్ని గ్రీసులో కలిపే ఉద్దేశం బ్రిటిష్ ప్రభుత్వానికి చేదని క్రీడాకేంద్ర స్పష్టపరిచారు.

మంచిరికార్డులకు తగినవి

SONGSTER

సంప్రదాయములు:

స్టీకపిడిల్సు	200 ఒక్కటి	రు 1/4
డ్రాంకపిడిల్	100 ఒక్కటి	రు 1/-
గోల్డ్ పిడిల్	100 ఒక్కటి	రు 2-

ఇండియాలో పోలీయేజంట్లు:

హార్టిలీ అండ్ పీక్ స్టాక్ లిమిటెడ్

11. బ్రిటిష్ ఇండియా స్ట్రీట్. కలకత్తా.

SIZAR & CO LTD SHEFFIELD Eng.

మంచిరకపు చేతిగడియారములు

అన్నీ సిద్ధరూపంలో తయారైనవి. గొప్ప పనితనము. ప్రతిటీ 3 యేళ్ళు పూచీ. లొమ్ములో కంటె అందముగా నుండును. ప్రతి గడియారముతో ఒక స్టాటిక్ స్ట్రాప్ లేక గొలుసు అందమైన పెట్టె సంపదుడును.

No. W. 101



స్త్రీల్ క్రోమియం కేసు (రాళ్ళు లేకుండ)		రు. 2
మంచిరకము ..	4 రాళ్ళు	రు. 38
.. ..	7 రాళ్ళు	రు. 40
.. .. రోల్డుగోల్డు (10 ఏళ్ల పూచీ)		రు 58
15 రాళ్ల సైయికారెస్ ఉక్కు		రు. 68
.. రోల్డుగోల్డు (10 ఏళ్ల పూచీ)		రు. 88

No. W. 102

స్త్రీల్ క్రోమియం (రాస్కోప్ మూవ్‌మెంట్)		రు. 30
.. .. మంచిరకం	4 రాళ్ళు	రు. 40
.. .. ..	7 రాళ్ళు	రు. 44
రోల్డుగోల్డు (10 ఏళ్ళ పూచీ)		రు. 60
15 రాళ్ల సైయికారెస్ ఉక్కు		రు. 70
.. రోల్డుగోల్డు (10 ఏళ్ల పూచీ)		రు. 90

No. W. 103

స్త్రీల్ క్రోమియం కేసు	4 రాళ్ల	రు. 4
మంచిరకము	7 రాళ్ల	రు. 45
రోల్డుగోల్డు (10 ఏళ్ల పూచీ)		రు. 62
15 రాళ్ల సైయికారెస్ ఉక్కు		రు. 72
.. రోల్డుగోల్డు (10 ఏళ్ల పూచీ)		రు 9.

పై రకాలలో దేనికైన తీసైజు 12½% అదనము. పాకింగ్-పోస్టేజి కస్చు రు. 0-12-0 అదనము. ఏ రెండు రెట్టించినను ఉచితము. అర్థరు పంపునప్పుడు గడియారపు సంఖ్య తెలుపుడు.

PIONEER WATCH CO.,
(A: P:) Post Box No: 11428, Calcutta:

సిగరెట్లు నిప్పుపెట్టెల ఏజన్సీ

సిగరెట్లు, నిప్పుపెట్టెల ఏజెన్సీ తీసుకోవలచినవారు, మంచిరకపు చౌక సిగరెట్లు నిప్పుపెట్టెల శాంపిల్సుకు వ్రాయవచ్చును. కాలెండరు ఉచితము.

National India Cigarette Coy.
Beadon Road, Lahore.
5 (2-33)

సమ్మ * బొలి

[illegible]

"జ్వాల"

తెలుగు జాతీయ వారపత్రిక, కర్నూలు.

నూతన సంవత్సరాదికి వెలువడుతున్నది.

ఘనమైన రాజకీయవ్యాసాలు, సమగ్రమైన రాష్ట్రసమాచారాలు, ప్రాంతీయవార్తలతోనూ,

నేతిబీరకాయ, చారస్తా, చేదుమాత్రలు, లోకోభిన్నరుచి, స్థలాలు, వస్తువులు అను ప్రత్యేక శీర్షికలతోనూ వ్యంగ్య చిత్రాలతోనూ,

ఈ గాడి కొనుకగా ఆంధ్రదేశానికి అందజేస్తున్నాము.

వివరములకు:— జ్వాల ఆఫీసు, కర్నూలు.

జనకోటియొక్క నోటి ఆరోగ్యం

గొప్ప లక్షం కుటుంబాలకు కావలిసిన ప్రత్యేకమైన టూత్ బ్రష్ అర్యన్ ఆదర్శమైనది. ఇది విలక్షణమైన స్వదేశీ బ్రష్ కావలసి కాక ఆత్యుత్కృష్టమైనది.

ఈ బ్రష్ పైరిలైజు చేసిన మహజమైన కుళ్ళు పళ్ళు పోడగలది. పేరెంటు చేయబడిన "అర్యన్ గ్రిప్" పద్ధతిలో పళ్ళు పోడగలది. ప్రపంచమంతటా ఈ రెండింటివలన కృత్రిమ కుళ్ళుబుగం సాధారణ బ్రష్‌లకన్న దాంతాలను ఉపయోగపడగలదు. ప్రపంచ ప్రసిద్ధులైన దంత వైద్యులు డాక్టరు డి. రర్‌గార్‌కర్‌గారిచే కనిపెట్టబడిన కొత్తదనమైన ప్రత్యేక రూపమగల ఇది నోటి యందు అన్ని భాగములను పరిశుభ్రపరచవలసిన అవసరమైన



కొనదగినది: కలాపి స్టోర్సు బొంబాయి 2

అర్యన్ బ్రష్ కంపెనీ. చాదరు. బొంబాయి

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.

ప్రకటన

సామానులు పోవుట, నష్టపడుట గురించి పరిహారపు క్లెయిములకు సంబంధించిన ఫిర్యాదులు తప్ప మిగతా ఏ ఫిర్యాదులైనను, యీకుయుంనుంచి పూర్వమువలె దానికి సంబంధించిన డిపార్టుమెంట్ లేక డిస్ట్రిక్టు ఆఫీసరులకుకాక, మద్రాసు పార్కుటౌన్‌లో ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే జనరల్ మేనేజరు (కంప్లెయింటు సెక్షన్.) వారికి పంపవలెనని యిందుమూలమున ప్రజలకు తెలియచేయడమైనది.

పార్కుటౌన్‌లోని ఎం అండ్ ఎస్ ఎం. రైల్వేవారి హెడ్ క్వార్టర్సు ఆఫీసులోని ఎంక్వయిరీ ఆఫీసునందును, రాయపురము, బెజవాడ, హుబ్లి, గుంటకల్లు, పాకాల యందలి డిస్ట్రిక్టు ట్రాన్సుపోర్టేషన్ సూపరింటెండెంట్ల (ట్రాఫిక్.) ఆఫీసులలోను, రైల్వే మీద, ముఖ్యస్టేషనులలోను, కంప్లెయింట్ పుస్తకములు యేర్పాటుచేయబడియున్నవి. ఈ కంప్లెయింట్ పుస్తకములు కోరిన వారికి లభించును. అని కేవలము ఫిర్యాదులకొరకు ఉద్దేశింపబడినవి కాని, సలహాలు నిమిత్తముకాదు. ఫిర్యాదు చేయవలసివచ్చినవారు, ఈ పుస్తకములలో వారి ఫిర్యాదు స్పష్టముగ వ్రాయవలెను. వారి పూర్తిపేరు, చిరునామా గూడ తెలియజేయవలెను. అందువల్ల వారి ఫిర్యాదుమీద తీసికొనవలసిన చర్యను గురించి వారికి తెలియజేయుటకు వీలుగా నుండును.

ఈ క్రింది విషయములకు సంబంధించిన వివరములు, సలహాలు, క్లెయిములు మద్రాసు పార్కుటౌనులోని ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే చీఫ్ కమర్షియల్ మేనేజరుగారి చిరునామాకు పంపవలెను.

పార్సెల్సుకు, గడ్డుకు రేట్లు, ఛార్జీలు.
ప్రయాణీకుల ఛార్జీలు.
ప్రయాణపుఛార్జీలు లేక యితర ఛార్జీల వాపసు.
కన్సెషనుల వివరములు.
రైళ్ల రాకపోకలు.
పార్సెల్సు లేక గడ్డు-ఆలస్యము.
పోయినట్టిగాని, పాడైనట్టిగాని, పార్సెల్సు లేదా గడ్డుకు కాంపెన్సేషన్ క్లెయిములు.
ప్రయివేటు లేక అసిస్టెడ్ సైడింగులకొరకైన దరఖాస్తులు.
కాంపెన్సేషన్, క్లెయిముల తీర్మానములో ఆలస్యము.
పబ్లిసిటీ.
రైల్వేవారిచే జారీచేయబడెడి పబ్లికేషనులలోను, స్టేషనులలోను, పెట్టెలోను ప్రకటనలు.
ఇండెంటర్, ఘనహారశాలలు లేక ప్లాట్‌ఫారము కంట్రాక్టరులు.*

* వేరువిధముగ తెలుపునంతవరకు మద్రాసులోని ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే డిప్యూటీ జనరల్ మేనేజరు (గ్రేయిన్‌సాప్ర), గారికి పంపవలెను.

ఈక్రిందివానికి సంబంధించిన భోగట్టాలు, సలహాలు—మద్రాసు పార్కుటౌనులో ఎం.అండ్ ఎస్.ఎం. రైల్వే, చీఫ్ ఆపరేటింగు సూపరింటెండెంటుగారికిగాని, సమీపమందలి డిస్ట్రిక్టు ట్రాన్సుపోర్టేషన్ సూపరింటెండెంటు(ట్రాఫిక్)గారికిగాని పంపవలెన

ప్రత్యేకవైద్యు.
రిజర్వుడు ఏర్పాట్లు.
స్టేషనులకు వాగనుల సప్లయి.
వెయిటింగు రూములు—స్టేషనుల మెయింటెనెన్సు.
రైళ్ల రాకపోకల వేళల నూర్పులు.
మెసర్సు, స్పెన్సర్ అండ్ కంపెనివారి ఘనహారశాలలు లేక డైనింగు కారులు.





సన్‌షైన్‌గ్లాక్సో

బిడ్డలను బొద్దుగా పెంచును

ఇండియాలో డిస్ట్రిబ్యూటర్లు:
హెచ్. జే. ఫాస్టర్ అండ్ కో., లిమిటెడ్
బొంబాయి, కలకత్తా, మద్రాసు, లాహోరు.

శిశురక్షణవిషయము గురించిన పుస్తకము 4 అణాల స్టాంపులకు పంపబడును. పేరు, అడ్రసు డి అక్షరములో వ్రాయవలెను. హెచ్. జే. ఫాస్టర్ అండ్ కో., లిమిటెడ్, పోస్టుబాక్సు నెం. 202, బొంబాయి.



కంట్రోలుధరలకు పాంటెక్స్ కలాలు

అరిగిపోని పాళీలుగల సరికొత్త డిజైనులో రంగు రంగుల కలాలు యు. యస్. ఏ. తయారు. తృప్తికి హామీ. గోల్డ్‌ప్లేటెడ్‌పాళీతో వెల రు 5 8-0; సుపీరియర్ రు 6 8-0; మంచిది రు 7-12-0; 14 క్యా. పాలిష్ గోల్డుపాళీ రు 8-8-0; ప్రీమియం రు 10-0-0; మంచిది రు 13-8-0; ఎక్‌స్ట్రా గోల్డ్‌ప్లేటెడ్ పాళీ రు 0-8-0; పేయరకం రు 1-4-0; 14 క్యా. గోల్డు రు 5-0-0; పోస్టేజి 0-12-0. ఒకేసారి రు 10 అంతకుపై అర్డర్లకు 12½% కమిషను. అంగ్లములో వ్రాయుడు.
YOUNG INDIA WATCH CO., P. B. 6744 (A. P) Calcutta.

సర్వజిహ్వామ వంటకాలాంగం

ఉతికికి గాని అలుకుటానికి గాని పంచాంగము చూడని హిందువు ఉండడు ప్రతి హిందూగృహానికి తప్పనిసరి వస్తువు పంచాంగము.

వైద్యశాస్త్రము ఔషధ ఫార్మసీ పేరిట వృక్షజాల శిలాజాల గాలనే గుజిలీలు పడినది.

అంధ్రపత్రికా కార్యాలయము

1000 కాపీలు రూ. 250/-
100 కాపీలు రూ. 27/8/-
వెల 1 కాపీ రూ. 0-5-0

ప్యాకింగ్ పోస్టేజి ప్రత్యేకము. ఆర్డరుతో డబ్బు, పోస్టు ఖర్చు అడ్వాన్సుగా పంపవలెను.

వివరములకు:
యు. సి. ఇ. వ్యు

Edited, Printed & Published by S. Sambh[illegible] Pr[illegible] Andhra Patrika Press, No. 7, Thambu Chetty Street [illegible]

మద్రాసు ప్రభుత్వ విధానవిమర్శ

మంత్రుల జీతాల డిమాండ్‌పై చర్చ

అసెంబ్లీలో ప్రధానితో వాగ్వాదం

మదరాసు, మార్చి 18: నిన్న సుధాన్నం ఘటనానంతరం శ్రీయం. జి. నరసారెడ్డిగారు ఎక్సైజు డిమాండు బలపరుస్తూ మద్యనిషేధమును సరియైన ప్రణాళికతో కొనసాగించవలసినదనీ, గత సంవత్సరం అనుభవమునకు అనుగుణ్యంగా యీ పనిని చేపట్టవలెనని కోరిరి. శ్రీ కె. రామచంద్రరావుగారు త్రాగుడువల్ల జనులకు కలిగే కీడు వివరించి అలవాటుగా మద్యపానముచేసేవారికి దేహదారుఢ్యమే గాక బుద్ధిమాంద్యంకూడా సంభవించగలదనియు ప్రజలు యీ దురభ్యాసానికి దాసులు కాకుండా వారల ఆరోగ్యాన్ని రక్షించే బాధ్యత ప్రభుత్వంవారిదనిగూడ, మద్యనిషేధం ఏ దేశమందైనా జయప్రదం కావాలంటే అది భారతదేశమనియు యీ మహోన్నత కార్యానికి ప్రజలు ప్రభుత్వంయందు సర్వదా కృతజ్ఞులుగా నుండగలరనియు చెప్పిరి.

శ్రీ కిక్కన్‌గారు మాట్లాడుతూ హరిజనులే యీ దురభ్యాసానికి ఎక్కువగా లోబడి యున్నారనియు ఆ నిరుపేదల స్థితి అభివృద్ధి పరచటానికి మద్యనిషేధం తప్పక అవసరమనియు యీ సంస్కరణ రాష్ట్ర మంతటగూడ అమలు పరుచుటకు ప్రభుత్వం త్వరలో చర్య తీసుకోవలె ననియు అన్నారు.

మహ్మద్ ఇస్మేల్‌గారు ప్రసంగిస్తూ మద్య నిషేధంఉండే జిల్లాలలో అక్కడక్కడ కొన్ని దొంగసారాయి తయారైన కేసులు జరుగుచున్నందుకు మనం విచారపడవలసిన అగత్యంలేదనియు పోనుపోను అట్టి కేసులు తప్పక తగ్గిపోవునని యు పోలీసు శాఖకంటే ఎక్సైజుశాఖ మద్యనిషేధ కార్యమును మరింత జయప్రదముగా వ్యవహరింపగలుగునని యు చెప్పిరి.

మంత్రిగారి జబాబు

కోటిరెడ్డిగారు చర్చకు బదులుచెప్పుచూ రామచంద్రరావుగారు వైద్యులు, కొంచెంగా త్రాగిన మద్యపానం దేహానికి చెడుచేసేదని చెప్పియుండినియు, వైద్యులధికసంఖ్యాకులు మద్యపానం నిషేధార్హమని చెప్పినపుడు ప్రభుత్వంవారు సంఘానికి సహాయం చేయవలదా యని ప్రశ్నించిరి. త్రాగుడువల్ల పన్నే రాబడి పాపం పొమ్ము పో యిందని విచారించరాదు. నరజీవితమద్యాగవంటి వస్తువులు రాబడి పారాదనవచ్చును. కాని బుద్ధిగలవా రెవ్వరు యీ పాపంపొమ్ము కోరరాదు. అర్ధరూపాయి ఖరీదుగల సారాయికి రూ. 8 యిచ్చి పేదవారు కొని త్రాగుచున్నారు. ఈ 7½ రూ. పన్నువంటిదే. కనుక మద్యనిషేధంవల్ల రాబడిపోయి, క్రొత్తపన్నులు విధించినచో పన్నుభారం పేదవారిపైనుండి పోయి యితరులపై పడును. త్రాగుడు పోయినచో ప్రజలధనం ఆరోగ్యం మిగులును. అది చాల ముఖ్యమైనవిషయం. జాతీయోద్ధరణవిధానం యింకొకటి మద్యనిషేధాన్ని మించియుండలేదు. ప్రజల ఆరోగ్యం కాపాడలేనిది విద్యాశాఖకు ఎక్కువ ఖర్చుపెట్టి ఏమిలాభం. మద్యనిషేధం అమలుజరుగుటకు విద్యాహీనులనుండి కన్న విద్యావంతులనుండి ఎక్కువ ప్రతికూలత వస్తున్నది. దినమంతా కష్టపడి త్రాగంది ఉండలేనివారుగూడ, నిషేధం అమలుజరిపిన ప్రాంతాలలో నేను పేద కొద్దిగల ప్రజలఖిలో తిరిగి సారా దుకాణాలు పెట్టుటంగూరా అని అడుగగ ఒకరిద్దరు కల్లుగీతగాండ్రు తప్ప అందరు వద్దనిరి. ఆ యిద్దరినా యింకేదయిన త్రాగుడు బరులు యిస్తున్నారు. పేదవారికి త్రాగుడు లేకుండా చేసినపుడు గొప్పవారికి మాత్రం ఎందుకు పెర్మిటులు యిచ్చి అవకాశం కలిగించాలి? ఇంగ్లాండులో నే నున్నపుడు చాల తక్కువమంది త్రాగుడికి అలవాటు పడియుండిరి. ఇపుడు హెచ్చుండ వచ్చును. యూరోపియనులకు నిషేధ ప్రాంతాలలో సాధారణంగా పెర్మిటులు యిచ్చితిని. కాని యీ దేశంలో స్థిరంగా ఉండిపోయినవారికి పెర్మిటులు నిరాకరించితిమి. భారతీయులకు సాధారణంగా పెర్మిట్లు నిరాకరించుతున్నామనిరి. కల్లుగీతవారికి బెల్లం పరిశ్రమలందు యితరవృత్తులందు అవకాశం కలిగించెదము. మద్యనిషేధం అమలు జరిపే కార్యం పోలీసుశాఖకే ఒప్పగించుటే మంచిదని తోచుచున్నది. ఎక్సైజు శాఖవారు వారికి తోడ్పడుచున్నారు. అని చెప్పి కోతలు ఉపసంహరించుకొన కోరిరి. టపునుగారు, నేనీ సాయే బుగారు కూడా ఉపసంహరించుకొన్న తరువాత డిమాండు అంగీకరించబడెను.

మద్రాసు జీతాలు

No 42,17,700 [illegible]

చేయమని ప్రధాని ప్రకాశం సంతులుగారు ప్రతిపాదించిరి.

హస్సేనుకోయాగారు రూ 100 కోతను ప్రతిపాదించి, ప్రభుత్వంవారి ఆహార, సప్లయి విధానములు ప్రజామోదమును పడయలేదనియు, పత్రికలు అంగీకరించలేదని ప్రధానియే అంగీకరించెననియు కాంగ్రెసుపార్టీలోనే వారికి సహాయంలేదనియు చెప్పిరి.

ప్రొద్దుటూరు సహకార సంఘాలలో జాతీయ ముస్లీములను నియమించి, ముస్లీము సంఘంలో గూడ కలతలు పెంచేరు. ముస్లీములకు తగు ప్రాతినిధ్యం యివ్వలేదు. ఇంగ్లాండులో తెల్లవారు తమకు మాగులో సమస్యలను న్యాయపాలానికిపంపి, పనికిరానివారినే ప్రభుత్వోద్యోగాలకు పంపుతారు. మన దేశంలో ప్రభుత్వోద్యోగమే ప్రధానంగా పెంచుతున్నాం. కనుక ముస్లీములకు తగిన ప్రాతినిధ్యం యివ్వాలి. తాత్కాలిక ఉద్యోగాలకు గూడ కమ్యూనలు జి. ఒ. అనులుజరపాలి. ఫిగ్గా డెవలపుమెంటు ఆఫీసర్లు కాంగ్రెసుపార్టీ డెవలపుమెంటు ఆఫీసరులుగ పనిచేసున్నారు.

మంత్రులు ప్రతికూలపక్షీయులకు సరియైన జబాబు చెప్పవలేదు; ఉదయం పత్రికలు చదవలేదని ఆహారశాఖ మంత్రిగారు సభలో 11 గం. చెప్పేరు. కేంద్రప్రభుత్వం వారి కంట్రోలు ఉత్తరువులు గూడ ఆ మంత్రిగారికి తెలియవు. ఈ మంత్రులు వచ్చినప్పటినుండి పరిపాలన ఏమి బాగుపడలేదు. కొబ్బరి కంట్రోలు అధికారం తమకేమీలేదని మంత్రిగారనవచ్చును గాని, వీరు కేంద్రప్రభుత్వానికి సిఫార్సు చేసియుంటే, పర్మిట్లు యీ వ్యాపారానికి అనర్థదాయకంగా నుండేవిగావు.

కంట్రోలు అమలుజరుగుటలో ప్రభుత్వ శాఖవారు చాల అసమర్థత చూపిరి. శిశిరం బగ 15 తేదీన కేంద్ర ప్రభుత్వంవారు కొబ్బరి కంట్రోలు రాష్ట్ర ప్రభుత్వంవారికి విడిచిపెట్టెనని, లేవులలోధరలు మాత్రం వీరు నిర్ణయించిరి. రాష్ట్ర ప్రభుత్వంవారు తమ ఉత్పత్తి ప్రాంతాలలో కొబ్బరి ధరలు యింకో 1½ రెట్లవరకు నిర్ణయించుటకుంటిరి. ఆ కాలంలో వ్యాపారం తప్పిబ్బయి పోయింది. ప్రభుత్వంవారు "బంగిలు" చేశారు. కొబ్బరికాయలధర కంట్రోలు చేయకుండా మాసెధర కంట్రోలు చేయడంవల్ల ఆధరకు విక్రయించుట కష్టమయింది. కొచిను, తిరువాంకూరు ప్రభుత్వాలు యింతకన్న చురుకుగా పనిచేసినవి. తినడానికే పనికివచ్చు కొబ్బరికాయలు మా జిల్లాలో రూ 60,000 లు మిగవగలవని చెడిపోడానికి సిద్ధంగా నున్నాయి.

మంత్రులు వర్తకులను విపరీతంగా దూషించుచు ప్రసంగించుచు ఉంటిరి. అందరిని దొంగ వ్యాపారులుగనే భావిస్తున్నారు. పైగా ఎటువంటి ప్రతికూలాంశోధన చేసిన లక్ష్యపెట్టం అని గూడ ఒక మంత్రిగారు, ప్రధాన మంత్రిగారుకూడ అన్నారు. పరిపాలకులు అట్లుండరాదు. ఇన్నిలోపాలున్న మంత్రివర్గాన్ని బలపరచుట కష్టం. దూరదృష్టిలేని అంతఃపుర హోలుగల మంత్రివర్గం మనకు లభించుటవలన దురదృష్టం. అని కోయాగారు చెప్పిరి.

అ. సలాంగారు, కోతను బలపరచుచు మంత్రివర్గంవారి విధానంవిమర్శిస్తూ, రాజీనామా నిచ్చిన మంత్రులకు యితర మంత్రులకు జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలు వారి గౌరవమును పెంచలేదు. మంత్రుల జీతాలు అంగీకరించే అధికారం యీ సభ్యులకు ఉన్నప్పటికి, మంత్రిపదవులకు ప్రాకులాడేవారి వివాదాలగూర్చి చర్చించుటకు వీలు లేదు. క్రొత్తమంత్రులను నియమించినపుడు ప్రధాని చర్య విమర్శచేయుటకు అవకాశం పుండదనుకొందును. గవర్నరుల జీతంగూర్చి చర్చింపరాదు.

జిల్లా అధికారులు మినుములు ఉలవలు కొనుటకు పెర్మిటులు యివ్వగా, మంత్రిగారు వాటిని రద్దుచేసిరి. బహుశః విశ్వాసరాహిత్యతీర్మానం వచ్చినాక అయియుండును.

ప్రాజక్టుల భౌతికస్థితినిగూర్చి తెలిసిన ప్రభుత్వ కార్యదర్శులు తమ బంధువుల పేరన అచట భూములను కొంటున్నారు. డాక్యుమెంటులు వారి పేరన లేకున్నా, పొలాలు వారివే అని అక్కడివారు చెప్పుతున్నారు. చెక్‌స్టయిలుశాఖయందు 90% వంతు బ్రాహ్మలు నియమింపబడ్డారు. రిటయిరు ఉద్యోగుల పేరన మదరాసు చెక్‌స్టయిల్సుకి పెర్మిటులు ఒసంగబడెను. డా॥ అలగప్ప చెట్టిగారికి, మాజీ గవర్నరుగారి భిక్షాన్నపై యీ మంత్రివర్గంవారు అధికారానికి వచ్చినాక పెర్మిటు యిచ్చేరు.

ప్రధాని—డా॥ అలగప్ప చెట్టిగారికి ఎవరిచ్చిరు, యెంత కాలం క్రిందట యిచ్చిరో చెప్పగలరా?

సలాం — బహుశః మంత్రివర్గం రాకముందు అయియుండును. కాని యీ ప్రభుత్వంవారు రద్దుచేయవచ్చు? (నవ్వు) [illegible]

[illegible] ఈశాఖపరిపాలన "రాసేయి" తీర్చి [illegible] గా [illegible] గింపడో లేదో కాని అలాగే అన్నాడు.

ప్రధాని—ఈ సభలో ఉపన్యాసాలకు నిరోధం లేదుకదాయని యిష్టంవచ్చినట్లు మాట్లాడరాదు. పెట్టయిలు కేసు యెపుడు ప్రారంభమయిందో తెలుసుకొని మరీ మాటలాడాలి.

సలాంగారు— ఏమో, చెప్పవలసింది చెప్పేను. దర్శకు కమిషనులో ముస్లీము సభ్యుడ్ స్థానం ఖాళీ అయినచోటి, డా॥ టి. టి. నాథాయణస్వామి నాయుడుగారిని కానీ, లెక్కేటి విశ్వనాథంగారిని కాని నియమించవని అనుకుంటున్నాను.

స్పీకరు (అధ్యక్షుడు స్థానంలో):— అనకోడాలనూర్చి, తెలియని విషయాలనూర్చి డాటలాడకండి.

సలాం — ప్రచురణశాఖయందు విచిత్రాలు జరుగుచున్నాయి. కొచిన సుబ్బారావుగారి "స్వతంత్ర"కు రూ 30,000 ప్రభుత్వంవారు యిచ్చేరు.

ప్రధాని:—స్వతంత్రకు రూ 30,000 యిచ్చేరన్నది సిద్ధాంతం.

సలాం:—బహుశః రూ 27000 యిచ్చియుంటారు.

ప్రధాని:—సభలో మాట్లాడే పార్లమెంట్రీకి ఉపప్పటికి, యిక్కడ మాట్లాడేవాటికి సభ్యులు జబాబుదారిగా నుండవలెను.

సలాం:—న్యాయశాస్త్రశిక్షణ పొందినదానికి సిద్ధంగానున్నాను. ఏ మంత్రికి సంబంధించని ప్రధాన పార్లమెంటరీ కార్యదర్శి యింకే రాష్ట్రమును నడుపలేదు. పార్లమెంటరీ కార్యదర్శులు గ్రామాలకుపోయి ప్రకాశం అనుకూలురు ఎవరు, కాని వారెవరు అని ప్రశ్నించుచున్నారు.

వాగ్వాదం

తరువాత సలాంగారు ప్రధాని అనేక శాఖలు తనుచేతిలో నుంచుకొని, కొద్దిమాత్రం యితరులకు పంచుటను విమర్శించారు. ప్రధానిలేచి, పరిపాలనాశాఖల విభజనగూర్చి సభ్యులు విమర్శింపరాదు. అది ప్రధాని హక్కనిరి. శాఖలు విభజన బాగుగనుండున పరిపాలన అసమర్థంగా నుంది. కనుక అది విమర్శింపరాదా, దానిగూర్చి అధ్యక్షులవారి రూలింగు కావాలని పోకడగా రడిగిరి.

అమ్మన్నరాజాగారు (స్పీకరు అధ్యక్షులవారు)—పరిపాలనా అసమర్థత గూర్చి మాట్లాడవచ్చును. కాని శాఖలపంపకం గూర్చి విమర్శింపరాదు.

తరువాత సలాంగారు జిల్లాబోర్డులు ఎన్నికలు నాయిదాలువేసి పైపన్నులు ఖరీదులను కలకాలం ఉంచి జీతాలు దండుగ చేయుచున్నారనిరి. ఆహారశాఖను ఒక్కరాత్రిలో యీ మంత్రివర్గంవారు సృష్టించిరనిరి.

ప్రధాని:-తిరిగి సభ్యులు విషయం తెలిసికోకుండా మాట్లాడుచున్నారు. ఆహారశాఖ మంత్రివర్గం రాకముందే ఏర్పడింది.

[illegible] ప్రసంగించుచున్నారు. ఆ ప్రసంగంలో ఆహారశాఖ పరిపాలన అంత చెడ్డ సుబ్బారావుగారిష్టంవచ్చినట్లు జరుగుచున్నదనియు చెప్పిరి. కాంగ్రెసు పెద్దలు గొల్లపూడి సీతారామశాస్త్రి, కొండా వెంకటప్పయ్య మున్నగువారు ఎలాచెపితే అలాగు మంత్రులు ఉత్తరువులు మారుస్తున్నారని సలాంగారనిరి.

ప్రధాని:-ఆ పెద్దమనుషులు ప్రభుత్వ వ్యవహారాలలో జోక్యం కలిగించుకుంటున్నారన్నది సత్యదూరం.

సలాం:-ప్రతి సారికి ప్రధాని అడుగవలసినా అడ్డువచ్చి కాదనరాదు.

ప్రధాని స్పీకరును (అప్పటికి మణుగంటిల్లైనాగు తమ స్థానం ఆక్రమించిరి) ఉద్దేశించి

"మీరు లేనపుడు సభ్యుడు ఎన్నో తప్పుడు విషయాలు చెప్పుచుండెగా నేను సవరించుచునే యుంటిని. ఇంకను సత్యమారములయిన విషయాలు పలుకుచున్నందున వారించవలసివచ్చింది" అనిరి.

స్పీకరు: సలాంగారు కాలవ్యవధి మించింది కనుక కూర్చోవాలి.

సలాం: ప్రధాని కోపంగనున్న నన్ను కూచోమంటున్నారా? స్పీకరు: ప్రధాని అట్లు కోరలేదు. టైము అయియోయింది.

సలాంగారు: వ్యక్తిగత సంజాయిషీ చెప్పకుండానని యింకో రెండునిముషాలు కాంగ్రెసుపార్టీ నాయకులగూర్చి విమర్శింపసాగిరి. స్పీకరు గంటకొట్టి కూర్చుండచేసిరి.

మ. ఇబ్రహీంగారు అరవంలో ప్రసంగించినాక 5-15 గం. సభముగిసెను.

ఐ.ఎస్.ఆర్. సంపత్ అండ్ కో

303, తంబుచెట్టివీధి,
జి. టి. మద్రాసు.
Tel:— "Beloved."
హెడ్డాఫీసు:—249, నాగ్ లేబిస్ట్రీట్,
బొంబాయి 3.
ఫోన్: 21665. "Tel: Sampathco"

రైస్ హుల్లర్లు, పిండిమరలు, రోటరీ గూనెమరలు, ఫిల్టర్ ప్రెస్ మరియు వీటి కన్నిటికి విడిభాగములు అమ్ము వ్యాపారులు. మేము బెల్టింగులు, ఆస్బెస్టాస్ షీట్లు, స్ప్రగులు, మరియు శ్రేష్టమైన ముడి ఐరన్ ప్లేట్ పుల్లీలు, పాట్లుక్లాస్సులు, సెంట్రిఫ్యూగల్ పంపులు యింకా యితర మెషినరీ భాగాలుకూడ సరఫరా చేయుదుము.

చిత్రకోట అస్తమా బూతి

5-4-47 పూర్తిమన దొక హెచ్చాదు సేవించినవో ఉబ్బసమును పూర్తిగ నిర్మూలించెడు జగద్విఖ్యాతమగు మందు. వెంటనే ఆంగ్లములో వ్రాయుడు.
Shree Mahatma Maunibaba, Ayurvedic Ashram,
Chitrakot (Dist Banda) U P.

లాహలీలో

గొర్రెలకు కావలసిన పచ్చికబయళ్లు పుష్కలతోనూ, పాష్మినా మేకలతోను ప్రసిద్ధమైన లాహుల్ పశ్చిమ టిబెటుకున్న, ఉత్తర పంజాబుకున్నూ మధ్యనున్న పర్వత ప్రదేశము. అది ఎప్పుడు 10,000 అడుగుల స్తవకు తగ్గదు. దేశముయొక్కయు, శీతోష్ణస్థితియొక్కయు కాఠిన్యము ఒక బలిష్ఠ జాతిని నిర్మాణము చేసినది. కాని వారికు పక్షులమీద స్త్రీకి యున్న మక్కువను అది తగ్గించలేదు. పండుగ సమయములందు లాహుల్ స్త్రీలు కర్పూరవాసన, వైడూర్యము, పగడము మరియు వెండినగలను వైభవముగా కలిపి ధరింతురు.

క్రిందభాగపు హిమాలయశ్రేణిల్లో యీ సామాన్యమైన, కాని స్నేహశీలురైన, జనులతో సంబంధము కష్టమగుచున్నది. వీనను హామామ్ సబ్బు ఆ దూరదేశములోనికి కూడా చొచ్చుకొనిపోయినది.

HAMAM
India's Favourite soap
హామామ్

[illegible] ప్రజలకు మక్కువైన [illegible]

[illegible] సేల్స్ డిపార్టుమెంటు 19-ఎ, వాకీల్ వీధి, [illegible] నెం. 81, [illegible]

A TATA PRODUCT

[illegible] ఆయిల్ మిల్స్ [illegible] లిమిటెడ్

శ్రీ కన్యకాపరమేశ్వరి దేవస్థానము చారిటీసు, మదరాసు.

1946 వ సంవత్సరము డిసెంబరు నెల 31 న తేదిన సంక్షేప బాలెన్సుషీటు.

మిగులు నము, జవాబుదారిగల అప్పులు.	రు. అ. పై.
అచ్చవలసిన చిల్లరనిల్వలు వగైరా	
బాదుగ, డిపాజిట్లు	1,0595--4-11
సిబ్బందిదీల సెక్యూరిటీ డిపాజిటు	4200-----9
విద్యార్థుల కాషన్‌డైపాజు. యితరడిపాజిట్లు	4626---7--3
స్కాలర్ షిప్ ఫండు	3435-13--5
డిప్రిసియేషన్ ఫండు	2315-12-10
ప్రావిడెంట్ ఫండు	8379--1-10
ఎండోడ్ ఫండ్సు అండ్ వడ్డీలెక్కు	11775--6--4
కలవల తిరువేంగడత్తాన్ శెట్టి బాలికాపాఠశాల వండెడ్ కాపిటల్ & మేనేజిమెంటు రిజర్వు	33630--4--2
రిజర్వు ఫండ్	13855-11--8
మిసలేనియస్	51290--7--3
మూలధనము	23,45,240-14--8
	రు. 24,95,345--5--1

సొత్తులు, ఆస్తి.	రు. అ. పై.
స్థిరసొత్తులు	19,82,592--0-11
వాహనములు. అమ్మవారి ఉత్సవసామానులు	42,339-13--1
పర్నీచర్ ఎలక్ట్రిక్ విద్దింగులు. ప్లాంటు అండ్ మెషినరీ వగైరా	35578-12--3
అమ్మవారి ఆభరణములు	70782--4--9
మెండి. ఇత్తరి పాత్రసామానులు....	15,246-12--5
భోజనసామాగ్రి వగైరాలు	2591-11--1
చిల్లర అప్పులు. బాదుగలు, డిక్రీ మొత్తములు, వడ్డీలు వగైరా	38066--6--2
గవర్నమెంటు బాండ్లు. ఇండియన్ బ్యాంకు పిక్సెడ్ డిపాజిట్లు	2,37,036--9--3
సిబ్బంది సెక్యూరిటీ డిపాజిట్లు వగైరా	3485--1--4
కలవల తిరువేంగడత్తాన్ శెట్టి బాలికాపాఠశాల	32367-10--0
ఇంపుపొర్కము. బ్యాంకి వగైరా	35254-13-10
	రు. 24,95,345--5--1

MEMBERS OF THE COMMITTEE OF MANAGEMENT. 1. Sri C. V. Raghava Chetty, Dharmakartha & President. 2. Sri P. V. Radhakrishna Chetty, Hardware Merchant. 3. Rao Saheb Sri A. Varadappa Chetty, J. P. & Special Hon. Presidency Magistrate. 4. Sri C. Vasudevan, B.A., B.L., Advocate. 5. A. L. Viswanadham Chetty, Contractor, P. W. D. 6. Sri D. Radhakrishna Chetty, Hardware Merchant. 7. Sri V. Rangamannar Chetty, B.A., B.L.,

MADRAS, 18—3—47. | B. Purushottam & Co., Registered Accountants. | C. Subbiah Chetty, B.A., Ag. Secretary.

మకరధ్వజ అసలు మొట్టమొదట జడమైన మూలిక. అది సేవించుటవలను మానవశరీరములో జీర్ణమగుటవలను అల్పముగా నుండునట్లు దానిని విశేషముగాను మెత్తగాను చూర్ణము చేయవలసియుండును. అయితే రోలు, రోకలిల్లా, యెంతో ప్రయత్నించినా, కావలసినంత సున్నితమైన పొడిగారాదు. అందువల్లనే మకరధ్వజ సాధారణముగా గుణమివ్వదు.

బాగా గుణం యివ్వటానికి వాడవలసిన

అనుమకరధ్వజ

ఒక బిళ్లలో 14 రోజుల వరకును. (7 బ్రాకెట్ బిళ్లలు)

Bengal Chemical & Pharmaceutical Works, Ld., CALCUTTA & BOMBAY.
ఏజంట్లు: ఎ. [illegible] గౌండర్ అండ్ కో., 41, బందరువీధి, మదరాసు.